18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 9 జనవరి 2025 | పేజీలు 10


## ప్రయాగ్‌రాజ్‌కు బయలుదేరిన శ్రీవారి కల్యాణ రథం

**తిరుమల, మేజర్‌న్యూస్:** హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ రాజ్(అలహాబాద్) వద్ద జనవరి 13 నుండి ఫిబ్రవరి 26వ తేది వరకు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక కుంభమేళాకు విచ్చేసే కోట్లాదిమంది భక్తులకు శ్రీవారిదర్శనాన్ని కల్పించేందుకు గాను టీటీడీ నమూనా ఆలయాన్ని నిర్మిస్తోంది టీటీడీ.



ప్రయాగ్‌రాజ్‌లోని సెక్టార్ 6, భజరంగ్ దాస్ రోడ్డులోని నాగవాసుకి ఆలయ సమీపంలో ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం కేటాయించిన 2.89 ఎకరాల్లో శ్రీవారి నమూనా ఆలయ ఏర్పాటు చేస్తున్నారు. ఉత్తరాది భక్తులు శ్రీవారి వైభవాన్ని సంతృప్తిగా తిలకించేలా తిరుమల తరహాలో స్వామివారి కైంకర్యాలు, ఉత్సవాలు నిర్వహించనున్నారు. జనవరి 18, 26, ఫిబ్రవరి 3, 12 తేదీలలో శ్రీవారి కల్యాణాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మహా కుంభమేళాలో శ్రీవారి నమూనఆలయ నిర్వహణ, భక్తుల సౌకర్యాల ఏర్పాటుకు టీటీడీ నుండి అర్చక స్వాములు, వేద పండితులు, వివిధ విభాగాల సిబ్బందిని ప్రయాగ్ రాజ్ కు పంపనున్నారు. తిరుమల నుండి ప్రయాగ్ రాజ్ కు బుధవారం ఉదయం 7గంటలకు శ్రీవారి కళ్యాణ రథంను పచ్చ జండా ఊపి చైర్మన్ బీఆర్ నాయుడు ప్రారంభించారు. కల్యాణ రథానికి మిగతా 2లో

## నాయుడుపేటలో పుట్టగొడుగుల్లా
# ప్రైవేట్ ఆసుపత్రులు

- సాధారణ జబ్బులకే రూ. వేలల్లో బిల్లులు
- ప్రైవేట్ ఆస్పత్రుల ధనదాహానికి ఆర్థికంగా చితికిపోతున్న నిరుపేదలు
- వైద్య, ఆరోగ్య శాఖ అనుమతులు లేకుండానే వైద్యశాలలు, ల్యాబ్‌లు ఏర్పాటు
- పరీక్షలు, చికిత్సల పేరిట జలగలా పట్టి పీడిస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలు
- క్లినిక్‌ల మాటున పెద్ద ఆస్పత్రులు నిర్వహణ
- కొరవడిన వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ
- ఇరుకు సందుల్లో , బహుళ అంతస్తుల భవనాల్లో యథేచ్ఛగా ఏర్పాటు
- రోగుల ప్రాణాలతో చెలగాటం
- ప్రమాదాలు జరిగితే రక్షణ చర్యలకు అవకాశం శూన్యం
- పట్టించుకోని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు
- ఇప్పటికైనా మానవత్వంతో మెలగాలనికోరుకుంటున్న జనం




**నాయుడుపేట, మేజర్‌న్యూస్:**

పట్టణ కేంద్రంలో నిబంధ నలకు విరుద్ధంగా నడుస్తున్న పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌పై వైద్యారోగ్యశాఖ అధికారులు దృష్టి సారించడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. సరైన ప్రమాణాలు పాటించని హాస్పిటళ్లలో వైద్యం 3సూదులు, 6 గోలీలుగా వర్థిల్లుతోంది. డాక్టర్లు లేక నర్సింగ్ సిబ్బంది లేకపోయినా కేవలం డాక్టర్ సర్టిఫికెట్లు మాత్రమే చూపించి ప్రైవేట్ ఆస్ప త్రులు నిర్వహించేందుకు అనుమతులు పొందుతున్నారని ఆరోపణలున్నాయి. కనీస వసతులు మిగతా 2లో




## మమ్మల్ని ఆపేదెవరు ?
# తొట్టిబండ కబ్జా




- మట్టి తోలి.. చదును చేస్తున్న వైనం
- రాత్రికి రాత్రే కబ్జాకు యత్నం
- చోద్యం చూస్తున్న రెవెన్యూ శాఖ అధికారులు
- తొట్టి బండను కాపాడాలని గ్రామస్తులు డిమాండ్

**వి.కోట, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో కబ్జారాయులు రెచ్చిపోతున్నారు. విలువైన బండపొరంబోకు భూములను బహిరంగంగా కబ్జాకు పాల్పడుతున్నారు.మొన్న ముదరం దొడ్డి గ్రామ పంచాయితీ సర్పంచ్ విలువైన బండ పరంబోకు భూమిని కబ్జా చేశారు. ప్రైవేట్ ఫామ్ హౌస్ నిర్మాణం చేపడుతున్నారు. నేడు దానమయ్య గారిపల్లిలో తొట్టిబండను కబ్జా చేసేందుకు ప్రయత్ని స్తున్నారు. కృష్ణాపురం గ్రామరెవెన్యూ సర్వే నెంబర్ 479/1ఎ2లో 2.90 సెంట్లు తొట్టిబండ ఉంది. ఈ బండపై తొట్టి ఆకారంలో సుమారు 8వేల లీటర్లు పట్టే దొన నడి మధ్యన ఉంది. వర్షం కురిస్తే అది నిండితే రెండు నెలలు పశుపక్షాదులకు తాగునీరు అందుతుంది. తరతరాలుగా దానమయ్యగారిపల్లి, వెంకటేపల్లి తదితర రైతుల పంట ఉత్పత్తుల నూర్పిడికి ఈ బండే ఆధారం. పలమనేరు-వి.కోట జాతీయ రహదారి ఆనుకొని ఉంది. ప్రస్తుతం సెంటు మిగతా 2లో

## తోపులాటలో నలుగురు భక్తులు మృతి

**తిరుపతి, మేజర్‌న్యూస్:**

వైకుంఠ ద్వార దర్శనం కోసం తిరుపతిలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో మూడు చోట్ల తొక్కిసలాట జరిగినది. నలుగురు భక్తులు మృతి చెందగా పలువురు భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందిన నలుగురిలో ముగ్గురు మహిళా భక్తులు ఉన్నారు. గాయపడిన వారిని రుయా ఆస్పత్రిలో చేర్పించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి వుంది.



## 72 కిలోల గంజాయి, మూడు కార్లు స్వాధీనం

- ఆరుగురు గంజాయి స్మగ్లర్ల అరెస్టు..
- గంజాయి విలువ రూ.25.50లక్షలు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు

5లో



# నాయుడుపేటలో పుట్టగొడుగుల్లా ప్రైవేట్ ఆస్పత్రులు

(మొదటిపేజీ తరువాయి)

లేని ఆసుపత్రుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆర్ఎంపీలకు, పిఎంపీలకు అంబులెన్స్ డ్రైవర్లకు కమిషన్ల ఎర చూపించి పేషెంట్లను తమ ఆసుపత్రులకు రప్పించుకుంటూ ఇష్టం వచ్చిన రీతిలో వైద్యం చేస్తూ, అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనే విమర్శలు అధికమయ్యాయి. ఆసుపత్రులతో పాటు రక్త పరీక్షలు, ఎక్స్ రే క్లినిక్ లు యదేచ్ఛగా వారికి నచ్చిన ధరలలో కొనసాగిస్తున్నారు. ఆర్ఎంపీలు సైతం పెద్ద పెద్ద ఆస్పత్రులను ఏర్పాటు చేసుకొని అన్ని రోగాలకు చికిత్సలు నిర్వహిస్తున్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిద్రమత్తును వీడడం లేదని గ్రామీణ ప్రాంతాల ప్రజలతో పాటు మునిసిపాలిటీ ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.ఏదైనా రోగం వచ్చి ప్రైవేట్ ఆసుపత్రుల మెట్లెక్కితే చాలు.. వాటి యాజమాన్యాలు, వైద్యుల బృందాలు కలిసి రోగులను పీల్చి పిప్పి చేస్తున్నాయి. అప్పటికీ ధన దాహం చల్లారక కాసుల కోసం వక్రమార్గాలను ఎంచుకుంటున్నాయి.



**నాయుడుపేటలో వైద్యం పక్కా వ్యాపారంగా మారిన వైనం...** నాయుడుపేట పట్టణంలో వైద్యం పక్కా వ్యాపారంగా మారిపోయింది. ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు రోగులను ఆర్థికంగా పీల్చి పిప్పి చేస్తున్నాయి. మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చేవారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని, చిన్నపాటి రోగానికి కూడా పలు రకాల వైద్య పరీక్షలు చేయించి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులు అందుబాటులో ఉన్నప్పటికీ అధిక శాతం మంది రోగులు ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం పొందేందుకు మొగ్గు చూపుతుంటారు. ఇదే ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహకులకు కలిసొస్తున్నది. కొంతమంది వైద్య నిపుణులు ధనార్జనే ధ్యేయంగా ప్రైవేటు ఆస్పత్రులను నడుపుతున్నారు. వైద్య, ఆరోగ్య శాఖ గణాంకాల ప్రకారం నాయుడుపేటలో అనుమతి పొందిన ప్రైవేటు ఆస్పత్రులు కొన్ని అయితే మరి కొన్ని అనుమతులు లేకుండా నడుస్తున్నాయి అని ఆరోపణలు ఉన్నాయి. అనుమతులు లేకుండానే ఆస్పత్రులు నడుపుతున్నారు.

**రక్తపరీక్షల పేరుతో దోపిడీ...** జ్వరం బాధితులు వైద్యం కోసం ప్రైవేటు ఆస్పత్రులకు వెళితే రక్త పరీక్షల పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారు. ఆస్పత్రులకు అనుబంధంగా ల్యాబ్‌లు ఏర్పాటు చేసు కోవాలంటే ప్రత్యకంగా అనుమతులు పొందాలి. కానీ చాలా ఆస్పత్రులు ఎటువంటి అనుమతులు లేకుండానే ల్యాబ్‌లు నిర్వహిస్తున్నారు. సాధారణ జ్వరం అయినప్పటికీ రక్త పరీక్షలతోపాటు అవ సరం లేకపోయినా ఆస్పత్రులకు అనుబం?ధంగా ఉండే లేబొరేటరీల్లో స్కానింగ్, ఎక్స్‌రే, ఈసీజీ వంటివి చేయించుకోవాలని ప్రిస్క్రిప్షన్ రాస్తున్నా రు. ఈ పరీక్షలకు రూ.వందలు, రూ.వేలల్లో ఫీజులు దండుకుంటున్నారు. ఇక ప్రైవేటు ల్యాబ్‌ల నిర్వాహకులు ప్రభుత్వ ఆస్పత్రులకు సమీపంలో ఎటువంటి అనుమతులు లేకుండానే కలెక్షన్ సెంటర్ల పేరుతో ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రైవేటు ఆస్పత్రులకు వెళితే రక్త, మూత్ర పరీక్షలు చేయించడం పరిపాటిగా మారింది. జ్వరంతో బాధపడుతూ ఆస్పత్రికి వెళితే.. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు ఎక్కువగా సోకుతున్నాయంటూ రోగులను భయభ్రాంతులకు గురి చేసి, ఆయా వైద్య పరీక్షలు చేయించుకునేలా రోగులపై మానసికంగా ఒత్తిడి పెంచుతున్నారు.

**ల్యాబ్‌లు, ఆస్పత్రుల్లో కానరాని ఫీజుల పట్టిక...** క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం ప్రైవేటు ఆస్పత్రులు, ల్యాబ్‌లలో ఏపరీక్షకు ఎంత ఫీజు తీసుకోవాలన్నది ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల వివరాల పట్టికను అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలి. కానీ నాయుడుపేటలో ప్రైవేటు ఆస్పత్రులు, క్లినికల్ ల్యాబ్‌లలో ఎక్కడా ఫీజు వివరాల పట్టికలు కనిపించవు. పైగా ఒక్కో రకం వైద్యానికి ఒక్కో ప్యాకేజీని నిర్ణయించి రోగుల నుంచి భారీగా డబ్బులు దండుకుంటున్నారు. ఇటీవల నాయుడుపేట చెందిన ఒక వ్యక్తి వైరల్ జ్వరంతో బాధపడుతూ వైద్యం కోసం పట్టణంలోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లారు. రక్తపరీక్షలు నిర్వహించిన వైద్యులు ప్లేట్‌లెట్‌లు బాగా పడిపోయాయంటూ భయాందోళనకు గురిచేసి నాలుగురోజులు ఇన్‌పేషెంట్‌గా ఆస్పత్రిలో వుంచారు. చివరకు రూ.40వేలు బిల్లు చేతిలో పెడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటువంటి దోపిడీలు ప్రైవేటు ఆస్పత్రుల్లో నిత్యకృత్యంగా మారాయి.

**పేరుకే స్పెషలిస్టులు...** ఆస్పత్రుల్లో ఆయా జబ్బులకు చికిత్స అందించడానికి నిపుణులైన ఫలానా డాక్టర్లు ఉన్నారంటూ బోర్డులు తగిలిస్తున్నారు. అది పేరుకే. అందులో ఎవరూ ఉండరు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైనప్పుడు మాత్రం స్పెషలిస్టులను రపిస్తున్నారు. వారితో చికిత్స చేయిస్తున్నారు. స్పెషలిస్టులు అందుబాటులో లేనప్పుడు ప్రభుత్వ ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నారు. ప్రైవేటు ఆస్పత్రుల ఏర్పాటు విషయంలో మరో విచిత్రమేమిటంటే వైద్యవృత్తిలో లేనివారు సైతం పెట్టుబడులు పెట్టి కార్పొరేట్ స్థాయిలో ఆస్పత్రులను ఏర్పాటు చేస్తున్నారు. తమకు అనుకూలమైన ఎంబీబీఎస్ డాక్టర్ల పేర్లు చూపి వారిపేరు మీద ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నారు. వీటిని రిజిస్టర్ కూడా చేయడం లేదు.

**మల్టీ స్పెషాలిటీ పేరుతో...** పలు ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహకులు మల్టీ స్పెషాలిటీ వైద్య సేవల పేరుతో గ్రామీణుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారు. నాయూపట్టణంలో ఆర్టీసీ బస్టాండ్‌కు సమీపంలో కొన్ని ప్రైవేటు ఆస్పత్రుల్లో 'సూపర్' రేట్లు వసూలు చేస్తున్నారు. ఇక ప్రైవేటు క్లినిక్‌లు నిర్వహిస్తున్న కొంతమంది వైద్యులతో, ల్యాబ్‌ల నిర్వాహకులు కుమ్మక్కవుతున్నారు. అవసరం లేకపోయినా పలురకాల వైద్య పరీక్షలు చేయించి, భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ల్యాబ్ ఫీజుల్లో 20 నుంచి 40 శాతం వరకు ల్యాబ్ నిర్వాహకులు, సంబంధిత వైద్యులకు కమిషన్ రూపంలో పంపుతుంటారు. ప్రైవేటు ఆస్పత్రులు, లేబొరేటరీల నిర్వాహకులుఅడ్డగోలుగా రోగులను దోచుకుంటుంటే వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు స్పందించినాణ్యత ప్రమాణాలు పాటించని ఆసుపత్రులపై, ల్యాబ్‌లపై, స్కానింగ్ సెంటర్లపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**నిబంధనలు గాలికి..** ఆస్పత్రులను ప్రజలు నివసించే నివాసాలకు దూరంగా, అన్ని హంగులు కలిగిన విశాలమైన భవనాల్లో ఏర్పాటు చేయాలి. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చే గదులు, అత్యవసర పరిస్థితుల్లో రోగులను తీసుకురావడానికి, లేదా ఇతర ఆస్పత్రులకు తరలించడానికి విశాలమైనరోడ్లు కలిగిన చోట వీటిని నిర్మించాలి. అగ్నిప్రమాదాలు జరగకుండా అన్నిరక్షణ ఏర్పాట్లను ఏర్పాటు చేయాలి. ఒకవేళ అనుకోకుండా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రోగులను సకాలంలో, సురక్షితంగా బయటకు తీసుకువచ్చే ఏర్పాట్లు, అలాగే మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక శకటం సులువుగా లోపలికి వచ్చే మార్గం, ఆస్పత్రి చుట్టూరా ఖాళీ స్థలం ఉండాలి. కానీ ఇవేవీ లేకుండానే నిర్వహిస్తున్నారు. రద్దీ ప్రాంతంలో, ప్రధానరోడ్ల పక్కన, కాలనీల్లో 300 చదరపు అడుగుల స్థలం దొరికితే చాలు.. అందులో నాలుగైదు అంతస్థుల భవనం నిర్మించి ఆస్పత్రులను తెరుస్తున్నారు. అద్దెకు దొరికినా సరే లీజు అగ్రిమెంట్ కుదుర్చుకొని ఏర్పాటు చేస్తున్నారు. చాలా ఆస్పత్రులను ప్రజల ఆవాసాల మధ్య ఏర్పాటు చేస్తుండడంతో దాని చుట్టు పక్కల నివసించే ప్రజలకు లేని రోగాలు అంటుకునే ప్రమాదం ఉంది.ఇప్పటికైనా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి నాణ్యత ప్రమాణాలు పాటించని ఆసుపత్రులపై, ల్యాబ్‌లపై, స్కానింగ్ సెంటర్లపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## ప్రయాగ్ రాజ్‌కు బయలుదేరిన శ్రీవారి కల్యాణ రథం

(మొదటిపేజీ తరువాయి)

టీటీడీ చైర్మన్ బీఆర్.నాయుడు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26వరకు యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో కుంభ మేళాలో టీటీడీ పాల్గొంటోందని టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. యూపీ ప్రభుత్వం కేటాయించిన 2.5 ఎకరాల స్థలంలో శ్రీవారి నమూనా ఆలయం ఏర్పాటు చేసామన్నారు.170 మంది సిబ్బందితో నమూనా ఆలయంలో తిరుమల తరహాలో అన్ని కైంకర్యాలు నిర్వహిస్తామని తెలిపారు. ఉత్తరాది భక్తులకు స్వామి వారి అర్జిత సేవలను తిలకించే భాగ్యం కల్పిస్తామన్నారు. జనవరి 18, 26, ఫిబ్రవరి 3, 12తేదీల్లో 4సార్లు శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కుంభమేళాను దిగ్విజయం చేసేందుకు అందరు సహకరించాలని కోరుతున్నట్లు తెలిపారు.



## మమ్మలని ఆపేదెవరు?.. తొట్టి బండుకబ్జా

(మొదటిపేజీ తరువాయి)

భూమి విలువ 3లక్షల పైగా పలుకుతోంది. ఇదే అదునుగా అక్రమార్కులు ఆక్రమించుకునేందుకు కుట్ర పడుతున్నారు. రాత్రికి రాత్రే బండపై మట్టి తోలారు. చదును చేస్తున్నారు.ఆక్రమణకు పాల్పడుతున్నారు. పలువురు రైతుల పొలాలకు బండమీదుగా వెళ్లేవారు.ప్రస్తుతం దారిని జెసిబి యంత్రాల ద్వారా తవ్వేశారు.రైతులు నిలదీస్తే బండ నాకే సొంతం అంటూ బెదిరిస్తున్నారు.బండను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. అడగడానికి మీరెవరు అంటూ బెదిరి స్తున్నారని పొలాల





రైతులు వాపోతున్నారు.పంట నూర్పిడి బండను చరబడితే పంట ఉత్పత్తులు ఎక్కడ నూర్పిడి చేసుకోవాలంటూ రైతులు వాపోతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన కాలం నుండి అక్రమాలు పెరిగిపోయాయని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ప్రభుత్వ భూమి కనబడితే కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే మండలంలో కబ్జాల పర్వం కొనసాగు తోంది. ఇంత జరుగుతున్న రెవెన్యూ శాఖ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదు. అక్రమాలకు ఊతమిస్తున్నారని అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు. ప్రభుత్వ భూములు రక్షించాల్సిన వారే భక్షించేందుకు అవకాశం ఇవ్వడం పై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కబ్జారాయుళ్ల చెరలో బండ పురంబోకు భూములు విలవిలలాడుతున్నాయి. జిల్లా కలెక్టర్ స్పందించి తరతరాలుగా నూర్పిడి బండగా వినియోగించు కుంటున్న తొట్టిబండను కబ్జా కోరల నుండి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లాలో రెవెన్యూ సదస్సులకు 149 అర్జీలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజల వద్దకు పాలనా సందర్భంగా రెవిన్యూ సదస్సులు జరుగుతున్న నేపథ్యంలో గ్రామ, మండలస్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6 నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి బుధవారం తిరుపతి జిల్లాలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, భూ సమస్యలను సులభతరంగా పరిష్కరించుకోవడానికి అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల గ్రామ స్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు జిల్లావ్యాప్తంగా నేడు 24 గ్రామ సభలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలకు భుసమస్యలు పరిష్కరించుకోనుటకు అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల గ్రామ స్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ రెవిన్యూ సదస్సులలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల రెవెన్యూ, సంబందిత అధికారులు పాల్గొని విజయవంతంగా రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి చిన్న చిన్న సమస్యలు ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించారన్నారు. తిరుపతి జిల్లాలో మొదటి రోజు నుండి నేటి వరకు జిల్లావ్యాప్తంగా 16459అర్జీలు అందాయని అందులో నేడు 149 అర్జీలు వచ్చాయని అందులో అసైన్మెంట్ ఆఫ్ హౌస్ సైట్స్ పై-8, అసైన్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ పై-11, క్యాస్ట్ వెరిఫికేషన్-0, మీ సేవ ద్వారా రెవెన్యూ పై-0, రీ సర్వే పై-9, ల్యాండ్ గ్రాబింగ్ పై-0, ఫాం 22ఎ పై-0, ఆర్ఓఆర్ పై -81, ఇనాం పై-0, ఇతర విషయాలకు సంబంధించి 35 వచ్చాయని తెలిపారు. ఈరోజు, ముందుగా వచ్చిన మొత్తం అర్జీలలో 434 అర్జీల సమస్యలను పరిష్కరించడం జరిగిందని మిగిలిన అర్జీల సమస్యలను కాల పరిమితి లోపల సంబందిత అధికారులు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.



## పొణక దంపతులకు శుభాకాంక్షలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** కొత్త సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రముఖ పారిశ్రామిక వేత్త పొనకా శివకుమార్ రెడ్డి, స్వచ్ఛ ఆంధ్ర సంస్థ మాజీ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ ఆకాంక్షించారు. గూడూరులోని కరణాలవీధిలో నివాసముంటున్న వారిని అభిమానులు కలిసి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. మాజీ కౌన్సిలర్లు, అభిమానులు కలిసి పూలమాల వేసి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పొనకా దంపతులచే కేక్ కట్ చేయించి అందరికీ పెట్టారు. దేవసేనమ్మ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, సంక్రాంతి పండుగను ఆనందాల నడుమ జరుపు కోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బాలిబోయిన రమేష్, సురేష్ రెడ్డి, కోదండ రామయ్య, సాయి, గోపాల్ యాదవ్, ముని, జమళ్ళ వాసు, హషిం, ఇమ్రాన్ పాల్గొన్నారు.



## ఆ వార్త పూర్తిగా వాస్తవ దూరం

**తిరుమల, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రజా సంబంధాల అధికారిణిగా పని చేసిన నిష్కా బేగం ఇంటిపై ఈడీ దాడులు చేసిందనీ, ఆ నగలను స్వాధీనం చేసుకున్నట్టు కొన్ని ఫోటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా వాస్తవ దూరం. టీటీడీలో అటువంటి వ్యక్తి ప్రజా సంబంధాల అధికారిగా ఎప్పుడూ లేరు. అంతే కాకుండా సదరు పోస్టులో గతంలో ఎక్కడో జరిగిన ఫోటోలను జతపరచి టీటీడీ పేరును వాడడాన్ని ఖండిస్తున్నాం. భక్తులను తప్పుదోవ పట్టించి వారి మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఇటువంటి అవాస్తవ వార్తలు ప్రచారం చేసే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటుందని టీటీడీ మరొకసారి హెచ్చరిస్తోంది.

## బషీర్‌కు జడ్పీటీసీ నివాళులు

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల గ్రామ పంచాయతీలోని పెద్ద మసీదు వీధిలో ఎలక్ట్రిక్ వస్తువుల దుకాణదారులు, వైఎస్ ఆర్సీపీ నాయకులు బషీర్ మృతికి రొంపిచెర్ల మండల జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి నివాళులర్పించారు. బుధవారం ఆయన స్వగృహం వద్ద ఆయన భౌతికకాయాన్ని సందర్శించారు. బెంగళూరులోని నారాయణ హృదయాలయాలో గత 45 రోజుల క్రితం బషీర్ గుండె ఆపరేషన్ చేయించుకున్నారు. అయితే ఆపరేషన్ అయిన తర్వాత కూడా గుండెపోటు రావడంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో అక్కడే చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని రొంపిచెర్లకు తీసుకురావడంతో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బషీర్ కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్సీపీ అండగా ఉంటుందన్నారు. ఆయన మృతి పార్టీకి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డాక్టర్ ఓ.లక్ష్మీనారాయణ, వైఎస్సార్సీపీ నాయకులు అల్లాబక్షు, మహబూబ్‌బాషా, యల్లమంద అల్లాబక్షు, జాకీర్, ఐడియా కాలేషా, నిజాముద్దీన్, బుడన్ సాబ్, మాబ్బాషా, బబ్లూ, రాజా సాహెబ్, బావాజీ, అబూబకర్, అన్సర్, మస్తాన్, టీ.యం.బాషా పాల్గొన్నారు.



## కిసోరి వికాసంపై అవగాహన సదస్సు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండల పరిధిలోని ఐసిడిఎస్ కార్యకర్తలు, సచివాలయ





ఉద్యోగులకు బుధవారం స్త్రీశక్తి భవనంలో కిసోరి వికాసం కార్యక్రమంపై అవగాహన సదస్సు జరిగినది. కోట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ మునికుమారి, ఐసిడిఎస్ సూపర్వైజర్ బుజ్జమ్మ మాట్లాడుతూ బాల్యవివాహాలు, బాలలఅక్రమ రవాణా, బాలలపై వేధింపులు, రక్తహీనత, రుతుక్రమ పరిశుభ్రత, సఖీ ఉమెన్ హెల్ప్‌లైన్ 18, సఖి వన్‌స్టాప్ సెంటర్లు, మహిళా మిత్ర, సైబర్ మిత్ర తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అన్నపూర్ణరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.



## ప్రజలు మేచ్చే పాలన టీడీపీకే సాధ్యం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ప్రజలుమెచ్చిన పాలన అందించేది ఒక్క తెలుగుదేశం పార్టీకేనని తెలుగుదేశం పార్టీ జిల్లా రైతు కార్యదర్శి నూతలపాటి ప్రసాద్ నాయుడు అన్నారు. దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సుకు విశేష స్థాయిలో స్పందన లభించిందని , మండలంలోని రైతులు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకున్నారన్నారు. తెలుగు దేశం పార్టీ జిల్లా రైతు కార్యదర్శి నూతలపాటి ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న భూ కొలతల్లోని తేడాలు, సర్వే నెంబర్లు మార్పులు, వారసత్వం పేర్లు నమోదు, సరిహద్దు సమస్య, భూ విస్తీర్ణంలో తేడాలు, ఈ సర్వే రికార్డుల్లో నమోదైన తప్పులు, కబ్జాలతో ప్రజలు కోల్పోయిన భూములు, అసైన్డ్, చుక్కల భూములు పరాదినం వంటి వాటికి గ్రామంలోని పరిష్కరించేందుకు ఒక చక్కటి వేదిక రెవెన్యూ సదస్సు అని తెలిపారు. భూ వివాదాలు పరిష్కరించేందుకే కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందన్నారు. సీఎం నారా చంద్రబాబునాయుడు ఆలోచన చేసి ప్రజల సమస్యలను తీర్చడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని, మండలంలోని ప్రతి ఒక్కరూ ఈ గ్రామ రెవెన్యూ సదస్సును సద్వినియోగపరచుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు కూడా మానవతా దృక్పథంతో అర్జీలు పునరావత్రుతం కాకుండా చూడాలని కోరారు.

## తూనికలు, కొలతల శాఖ అధికారి ఆకస్మిక తనిఖీలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలో లీగల్ మెట్రాలజీ శాఖ ఇన్ స్పెక్టర్ మల్లేశ్వర్ అధ్వర్యంలో తూనికలు, కొలతల శాఖ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. బుధవారం ఉదయం తిరుపతి లీగల్ మెట్రాలజీ శాఖ డిప్యూటీ కంట్రోలర్ జివి సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు చిత్తూరు ఇన్స్పెక్టర్ మల్లేశ్వర్ తమ సిబ్బందితో కలిసి చిత్తూరు నగరంలోని పలు దుకాణాలలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. చిత్తూరు లీగల్ మెట్రాలజీ శాఖ ఇన్ స్పెక్టర్ మల్లేశ్వర్ మాట్లాడుతూ దుకాణాల్లో తూనిక రాళ్ల వెనుక వైపు లీగల్ మెట్రాలజీ శాఖ ముద్రలు లేకపోవడం వంటి అవకతవకలు తమ తనిఖీల్లో వర్తకులు తూనికలు, కొలతల శాఖ మార్గదర్శకాలు సూచ నల ప్రకారమే విక్రయాల కొనసాగించాలని సూచించారు. అలా కాదని మోసాలకు పాల్పడితే శాఖా పరంగా కేసులు నమోదు చేస్తా మని హెచ్చరించారు. చిత్తూరు పరిధిలో తూనికలు కొలతలపై జరిగే మోసాలను తన సెల్ నంబర్ 9700440176 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. తనకు అందిన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపడతానని స్పష్టం చేశారు.



## వైఎస్.జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఉగ్గుమూడి బ్రదర్స్

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడలో ఏర్పాటు చేసిన దిశ, దశ, సమావేశానికి ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయకుడు కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, కామిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, అల్లూరు అనిల్ రెడ్డి, బృందం బుదవారం విజయవాడలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. ఇందులో భాగంగానే సూళ్లూరుపేట మండలం ఉగ్గుమూడి గ్రామానికి చెందిన వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉగ్గు మూడి గురుమూర్తి ఉగ్గుముడి మణి లు సమావేశం అనంతరం ప్రత్యేకంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిచి పుష్పగుచ్చం అందజేశారు. నియోజక వర్గంలో ఉన్న ప్రతి కార్యకర్త మీ వెంటే ఉంటూ రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పోరాడుతామని అది నేతకు హామీ ఇచ్చినట్లు తెలిసింది.



## పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రెండవ పట్టణంలోని ఇందిరా నగర్ మునిసిపల్ పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామగ్రి, స్వీట్స్, బిస్కెట్స్ పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ గూడూరువెస్ట్ ఆధ్వర్యంలో బుధవారం సీనియర్ రొటెరియన్ శ్రీకంటి రామ్మోహన్ రావు, రాజ్యలక్ష్మి దంపతుల మనవడు ఆర్యన్ జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. రామమోహన్ రావు మాట్లాడుతూ పేదవర్గాల వారు ఎక్కువగా నివాసం వుండే ఈ ప్రాంతంలో ప్రభుత్వ స్కూల్ ఆవశ్యకతను గుర్తించి స్కూల్ భవనం నిర్మించి అందరి సహకారంతో ప్రభుత్వం ద్వారా స్కూల్ ఏర్పాటు చేయటం జరిగిందని, అదనపు గది నిర్మాణం కొరకు మున్సిపాలిటీకి రూ. 2లక్షలు డిపాజిట్ చేశామన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో వున్న అదనపు భవనం పూర్తి చేయుటకు రోటరీక్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నాశిన నాగులు, మాజీ కౌన్సిలర్లు బిల్లు చెంచురామయ్య, పరుచూరు సుబ్రమణ్యం, రోటరీ సభ్యులు సుబ్రమణ్యం, బుజగేంద్ర రావు, సనత్ కుమార్ రెడ్డి, రాఘవ రెడ్డి, నాగరాజారెడ్డి, హరనాథ్ రెడ్డి, మందిపాటి వాసు, బలరామి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.





## మున్సిపల్ ఆఫీస్ ఎదుట టీడీపీ నాయకుల ధర్నా

**పుంగనూరు, మేజర్‌న్యూస్:**

పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ ఎదుట బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సయ్యద్ సుహేల్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ చల రామచంద్రారెడ్డి ఇచ్చిన లెటర్ ఫ్యాడ్డును మున్సిపల్ కమిషనర్ చెత్త బుట్టలో పార వేసి అవమానించిన కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన టీటీడీ చైర్మెన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని కాకులమాను దిబ్బ వద్ద ఉన్న డంపింగ్ యార్డును గురువారం ఉదయం టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు, భారత ప్రభుత్వ సైంటిఫిక్ సలహాదారు, డిఆర్‌డిఓ మాజీ చైర్మన్ డా.జి.సతీష్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. టిటిడి ట్రస్ట్ బోర్డు చైర్మన్ మాట్లాడుతూ తిరుమలలో లక్షలమెట్రిక్ టన్నుల చెత్త పేరుకు పోయిందన్నారు. ఇది తిరుమల పరిసర ప్రాంతాలతో పాటు ప్రజలకు ప్రమాదకరమన్నారు. ప్రతిరోజూ దాదాపు 50-60టన్నుల వ్యర్థాలు ఇక్కడ పోగవుతున్నాయన్నారు. కాబట్టి వ్యర్థాలను తక్షణ క్లియరెన్స్ చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ సమస్యకు శాశ్వత, తక్షణ పరిష్కారం చూపాలని సతీష్ రెడ్డిని కోరామన్నారు. త్వరలో సమగ్ర నివేదిక అందిస్తారన్నారు. అనంతరం సతీష్‌రెడ్డి మాట్లాడుతూ తిరుమలలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన డంపింగ్ యార్డును క్లియర్ చేయాలనే ఆలోచన టీటీడీ చైర్మన్‌కు రావడంపై అభినందించారు. ఈ వ్యర్థాలను ఎలా వేరు చేయాలో పరిశీలించేందుకు త్వరలో సాంకేతిక నిపుణుల బృందం తిరుమలలో సందర్శిస్తారని తెలిపారు. వ్యర్థాలలో కొంత భాగాన్ని కర్మాగారాలకు, మరికొంత భాగాన్ని ఎరువుగా ఉపయోగించవచ్చని సూచించారు. ముందుగా వ్యర్థాల నమూనాలను ల్యాబ్ టెస్టింగ్‌కు పంపుతామన్నారు. ల్యాబ్ నివేదిక వచ్చాక ఈ సమస్యకు నిర్దిష్ట పరిష్కార మార్గాన్ని నివేదిక రూపంలో అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి పాలకమండలి సభ్యులు పనబాక లక్ష్మి, భానుప్రకాష్ రెడ్డి, టిటిడి సీఈ సత్యనారాయణ, టిటిడి హెల్త్ ఆఫీసర్ మధుసూధన్ పాల్గొన్నారు.



# రుయా ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు

## - జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణానికి తలమానికమైన రుయా ఆసుపత్రికి తిరుపతి నుంచే కాకుండా చుట్టుపక్కల జిల్లాలను నుంచి కూడా పెద్ద సంఖ్యలో ఈ ఆసుపత్రికి రోగులు వస్తుంటారు రుయా ఆసుపత్రిలో మెరుగైన పలు సౌకర్యాల ఏర్పాటుకు కమిటీ ఆమోదిస్తూ, పేదలకు మెరుగైన నాణ్యమైన వైద్యం అందించాలనే ప్రభుత్వ ఉన్నత ఆశయానికి అనుగుణంగా వైద్య సేవలు అందించాలని వైద్య అధికారులను, సిబ్బందిని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు ఆదేశించారు. బుధవారం స్థానిక ఎస్వీ వైద్య కళాశాల పాలన భవనం కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ చైర్మన్ హోదాలో అధ్యక్షత వహించి సంబంధిత కమిటీ సభ్యులతో సమీక్షలో పాల్గొని రుయా ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశాన్ని నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ సమావేశంలో నగరపాలక సంస్థ ఎన్.మౌర్య, ఎస్.వి. మెడికల్ కళాశాల పిన్సిపాల్ డా. పి.ఎ.చంద్రశేఖరన్, ఎపిఎంఎస్ ఐడిసి. ఎం.శివరామి రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డా. వి.బాలకృష్ణ నాయక్, తిరుపతి జిల్లా ఆరోగ్య, వైద్యాధికారి, డా. ఎస్.ఆనంద మూర్తి, జిల్లా డిసిహెచ్‌ఎస్, రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.జి రవి ప్రభు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు వారి సిబ్బంది, ఇంజనీర్లు, ఇతర అధికారులు సమన్వయంతో పనిచేసి ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా రుయా హాస్పిటల్ సూపరింటెండెంట్ రవి ప్రభు మెంబర్ కన్వీనర్ హోదాలో ముందుగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై తీసుకున్న చర్యలను కమిటీకి వివరించారు. అనంతరం అజెండా అంశాలపై కమిటీకి నివేదించారు. కమిటీలో మునుపటి HDS సమావేశం (18-10-2024) నాడు తీసుకొన్న తీర్మానాల స్థితిని తిరిగి సమీక్ష నిర్వహించగా మునుపటి సమావేశంలో చర్చించిన విషయాలు దాదాపు పూర్తిగా అయ్యాయని తెలుపగా మిగిలిన వాటిని త్వరగా పూర్తి చేయవలసినదిగా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా బుధవారం సమీక్షలో తీసుకున్న నిర్ణయాలు డైట్ కాంటీన్ వద్ద పారిశుధ్య పైప్ లైన్స్ రిపైర్స్, ఇతర మరమ్మతులు కోసం రూ. 2.50 లక్షలు కేటాయించుటకు ఆమోదము తెలపడమైనది. గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీ నందు భవన, ఇతర మరమ్మతులు కోసం రూ. 7.50 లక్షలు కేటాయించుటకు ఆమోదము తెలపడమైనది. అలాగే టీబీసీ, డీఎస్టీ లాబరేటరీలో, ఇతర మరమ్మతులు కోసం రూ. 9.50 లక్షలు కేటాయించుటకు ఆమోదం తెలపడమైనది. అవసరం మేరకు కార్యాలయంలో పనిచేయు సిబ్బందికి కంప్యూటర్స్, కొనుగోలు చేయుటకు ఆమోదం తెలిపారు. పిడియాట్రిక్ సర్జరీ నందు అనస్తీషియా వర్క్ స్టేషన్ కొనుటకు రూ. 1.35 లక్షలు కేటాయించుటకు కమిటీ ఆమోదించింది. మంచాలు- 10 కొనుటకు ఆమోదం తెలుపడమైనది. హెచ్‌డిఎస్ చైర్మన్ కమిటీకి ఇద్దరు సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు విభాగాల వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏటి పండుగను...

# అంగరంగ వైభవంగా నిర్వహిద్దాం

## - పండుగ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే నెలవల

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో నిర్వహించే ఏటి పండుగలో భాగంగా స్వర్ణముఖి నది వద్ద ప్రాంతాన్ని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏట ఉత్స వాలు నాయుడుపేట పట్టణంలో ఏటి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని, ఈసారికూడా అదే విధంగా నిర్వ హిస్తామని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌక ర్యాలు కల్పించాలని, ప్రజలు అవసరాల ఏవైనా తన దృష్టికి తీసుకురావాలని, అదేవిధంగా బ్రిడ్జి మీద నూతనంగా లైటింగ్ ఏర్పాటు చేయాలని, స్వర్ణముఖి నది బోర్డును ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ని ఆదేశించారు. ఈ సంవత్స రం ఏటి పండుగ ఉత్సవాలను జనవరి 15,16,17 తేదీల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, యువ నాయకుడు నెలవల రాజేష్, పసలు గంగా ప్రసాద్, సూళ్లూరుపేట జనసేన ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్, దార్ల రాజేంద్ర, మొండెం బాబు తదితరులు పాల్గొన్నారు.



# కాణిపాకం వరసిద్ధునికి రూ. 2.50 లక్షల విరాళం

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ అభివృద్ధి నిమ్మితం రేణిగుంట,తిరుపతి కి చెందిన అనేదాత దాసరి రాంప్రసాద్ 2 లక్షల 50 వేలు రూపాయలు చెక్కు రూపంలో ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి చేతులు మీదగా బుధవారం ఉదయం అందజేశారు. ఈ విరాళ ధాతకుఆలయ సంప్రదాయ ప్రకారం. ఈ విరాళం ధాతకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



# వచ్చిన ఫిర్యాదులకు కమిషనర్ స్పందన

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని మూడవ వార్డు పోస్టల్ కాలనిలో ప్రజల ఫిర్యాదులను బుధవారం ఉదయం కమిషనర్ ఎన్.మౌర్య క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే సమస్యలను కమిషనర్ అధికారులతో కలసి పరిశీలిస్తున్నారు. ఈ మేరకు బుధవారం ఉదయం పోస్టల్ కాలని లో రోడ్లు, డ్రైయినేజీ కాలువలను పరిశీలించారు. పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. అలాగే అభివృద్ధి పనులకు అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే డ్రైయినేజీ కాలువల్లో ఎప్పటికప్పుడు మురుగు, చెత్త తొలగించి మురుగునీరు సజావుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రమణ, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.



ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు

# ఇంటింటా కుష్టు వ్యాధి సర్వే

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఇంటింటా కుష్టు వ్యాధి సర్వే చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, జిల్లా కుష్టు ఎయిడ్స్, టీవీ అధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని వైద్యాధికారులందరికీ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రారంభించారు. జిల్లాలోని వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి చర్మం మీద స్పర్శ లేని మచ్చలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి వారి వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యాధికారి దగ్గర పరీక్ష చేయించి వాటికి సంబంధించిన చికిత్సను అందించాలన్నారు. దీనికోసం వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేయాలని ఈ వ్యాధి చికిత్స. కారణాలు నివారణ చర్యలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం కుష్టు వ్యాధి లక్షణాలు, చికిత్స విధానం మొదలగునవి వైద్య అధికారులకు వివరించారు. అనంతరం జిల్లా కుష్టు ఎయిడ్స్, టీపీ అధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మచ్చలను అశ్రద్ధ చేయకుండా శరీరంలో పూర్తిగా పరీక్ష చేయాలన్నారు. ఇందుకోసమే ఆడవాళ్లను ఆశ వర్కర్లు మగవాళ్ళను మేల్ వాలంటీర్లు పరీక్ష చేస్తారన్నారు. అనంతరం డామియ ఎన్ ఫౌండేషన్ ఇండియా ట్రస్ట్ జోనల్ కోఆర్డినేటర్ సతీష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కుష్టు వ్యాధి గురించి వైద్యాధికారులకు ఆయన వివరించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ మృదుల వాణి, డాక్టర్ హరిత, డాక్టర్. మురళి కృష్ణ లెప్రసీ వార్డు వైద్యాధికారి డాక్టర్ మధుబాబు, డాక్టర్ రాజా, డిపిమోఓ, డాక్టర్ . శ్రీనివాస రావు, డిస్ట్రిక్ట్ న్యూక్లిస్ టీం, డాక్టర్ ఎస్వీ రమణ, ఫిజియోథెరపిస్ట్, డిపిఎమ్ఓ. తిరు జ్ఞానం, డిప్యూటీ డెమో. కిరణ్ కుమార్, ఎస్ .ఓ. నాగేంద్ర కుమార్, జిల్లాలోని వైద్యాధికారులు, నోడల్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భోగ నంజుండేశ్వర ఆలయంలో ఎలాంటి అక్రమ కట్టడాలు జరగలేదు

## - ఆలయ ఈఓ కే.కమలాకర్

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** శ్రీ భోగ నంజుండేశ్వర ఆలయంలో ఆలయ ఈవో కే కమలాకర్ బుధవారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని వాటిని కమిషనర్ అడ్డుకున్నారని పలు సోషల్ మీడియాలో రావడం జరిగిందన్నారు వీటిని అసత్య వార్తలుగా ఖండిస్తున్నామన్నారు ఆలయం మొత్తం 115- 13 సర్వే నెంబర్లు 22 సెంట్లు విస్తీర్ణంలో ఉందన్నారు ఆనాటి నుండి ఈనాటి వరకు ఆలయ ప్రాంగణంలో ఎండోమెంట్ పరిధిలోనే ఉందన్నారు కానీ గతంలో ఒక రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి ఈ స్థలమును చూపించి 115-12 సర్వే నెంబర్ పెట్టి ఒక వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేసి అమ్ముకోవడం జరిగింది కానీ ఈ విషయం తెలుసుకున్న మేము చట్టపరంగా మున్సిపల్ కమిషనర్ సమక్షంలో స్థలము కొనుక్కున్న వారి సమక్షంలో మున్సిపల్ సర్వేయర్ సర్వే చేసి సరిహద్దులు గుర్తించి ఇది పూర్తిగా ఆలయానికి సంబంధించిందని తెలియజేయడం జరిగింది. అంతేగాక దీనికి సంబంధించిన అన్ని రికార్డులు మా వద్ద ఉన్నాయన్నారు అయినను కొంతమంది ప్రోత్బలంతో ఆలయ స్థలంలో చట్టపరంగా నిర్మాణాలు చేస్తుంటే అడ్డుకోవడం జరిగిందన్నారు మేము స్థలానికి సంబంధించిన అన్ని రికార్డులను రెవెన్యూ, మున్సిపల్ శాఖ అధికారులకు ఇవ్వడం జరిగింది కానీ ఆలయ నిర్మాణాన్ని అడ్డుకోవడం చాలా బాధాకరమన్నారు ఇదేవిధంగా నిర్మాణానికి అడ్డు తగిలితే చట్టపరమైన చర్యలు చేపడతామని ఆయన హెచ్చరించారు.



# 72 కిలోల గంజాయి, మూడు కార్లు స్వాధీనం

**- ఆరుగురు గంజాయి స్మగ్లర్ల అరెస్టు**
**- గంజాయి విలువ రూ .25.50 లక్షలు**
**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు**




**తడ/చిల్లకూరు/ తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో తడ, చిల్లకూరు పోలీసు స్టేషన్ అధికారులు కీలక ఆపరేషన్‌లో భాగంగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఐదుగురు, పుత్తూరుకు చెందిన ఒకరు మొత్తం ఆరుగురు గంజాయి స్మగ్లర్లను అరెస్టు చేసి మొత్తం రూ.25, 50,000 విలువగల గంజాయి, 03 కార్లు స్వాధీనం చేసుకొన్నట్లు జిల్లా ఎస్పీఎల్. సుబ్బరాయుడు తెలిపారు. బుధవారం చిల్లకూరు, తడ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన గాంజా కేసు యొక్క వివరాలను బుధవారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఎస్పీ వెల్లడించారు. తడ పోలిస్ స్టేషన్ పరిధిలో గోప్యమైన సమాచారం ఆధారంగా ఉదయం 6:00 గంటల ప్రాంతంలో సి.ఐ మురలీకృష్ణ, ఎస్.ఐ కొండప్ప నాయుడు, పోలీసు సిబ్బంది ఒక కారులో చెన్నైకి తరలించేందుకు సిద్ధంగా ఉన్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా గంజాయిని పసుపులేటి గిరి బాబు, మోహన్ మదన్ కుమార్, పంజనాదన్ అజయ్, మునుసుందరం కీరుబాకరణ్ అనే వ్యక్తుల వద్ద నుంచి కొనుగోలు చేసి తమిళనాడు ప్రాంతాలలో విక్రయిస్తున్నా రని వెల్లడించారు. అరెస్ట్ అయిన నిందితుల్లో కొంగల్, గుమ్మడిపూండికి చెందిన కె. షారుఖాన్. ఇతను గతంలో హత్య కేసు, ఎన్డీపీఎస్ కేసు, కొట్లాట కేసుల్లో నిందితు డిగా ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. సామిరెడ్డి కండ్రిగ, గుమ్మడిపూండికి చెందిన జి. ఆరుళ్. చిల్లకూ రు పోలిస్ స్టేషన్ పరిధిలో 72 కిలోల గంజాయి, రెండు కార్లు, మొత్తం విలువ సుమారు రూ. 16,00,000 స్వాధీనం అలాగే పుత్తూరు ప్రాంతానికి చెందిన పసుపులేటి గిరి బాబు. ఇతను గతంలో హెూమ్ గార్డ్‌గా పనిచేసి తొలగించబడ్డాడు. తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లాకు చెందిన మోహన్ మదన్‌కుమార్, తమిళనాడులోని గుమ్మడిపూండికు చెందిన పంజనాదన్ అజయ్, మునసుందరం కీరుబాకరన్‌గా గుర్తించారు. నిందితులు కాకినాడ జిల్లా తుని ప్రాంతానికి వెళ్లి గంజాయి కొనుగోలు చేసి, చెన్నై సమీపంలోని గుమ్ముడిపూండి, పుత్తూరు పరిసర ప్రాంతాలలో విక్రయాలు చేస్తూ అధిక లాభాలు పొందాలని ప్రయత్నించారు. పోలీసుల తనిఖీలను చూసి పారిపోవడానికి ప్రయత్నించినప్పటికీ, చిల్లకూరు పోలీసులు, ఎమ్మార్‌ఓ, సిబ్బంది సత్వర చర్యతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా, సంబంధిత నేరాలపై పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని, ఈ తరహా చర్యలు నిరంతరం కొనసాగితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. మీకు అక్రమ రవాణా పై ఏదైనా సమాచారం తెలిసి ఉంటే లేదా సహాయం కావాలంటే.. దయచేసి మా హెల్ప్‌లైన్ నెంబర్ 8099999977 లేదా డయల్ 100 లేదా డ్రగ్స్ టోల్ ఫ్రీ నెంబర్ 14446 ను సంప్రదించండి. మనమందరం కలిసి, సురక్షితమైన, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకుందాం ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అబినందించారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ రవిమనోహరాచారి, శాంతి బద్రతలు, డిఎస్పీలు రమణ కుమార్, చెంచు బాబు, సిఐలు, యస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

**డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 33 మందికి జరిమానా..**

తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 33 మందిని 4వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా గౌరవ జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మొత్తం 33 మందికి రూ. 3,30,000లు జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. రోడ్డుకి ఇరువైపులా వాహనాలకు పాదచారులకు అడం కలిగిస్తూ రోడ్డు పైన వ్యాపారాలు చేసే వాళ్ళకి ఒక్కొకరికి రూ. 500ల చొప్పున బుధవారం 22 మందికి రూ.11,000ల జరిమానా విధించినట్లు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సంధ్యారాణి తీర్పు చెప్పారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును ఎస్పీ అభినందించినారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ బాధ్యతతో విధులు నిర్వర్తించాలని ఆయన సూచించారు.



## ఒక్కరోజులోనే రైతు సమస్య పరిష్కారం

**- ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన రైతు చలపతి**

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రజల నుండి అర్జీల స్వీకరణ కార్యక్రమంలో వ్యవసాయ బోరుకు పంప్ సెట్ కావాలని శాంతిపురం మండలం సోమాపురం గ్రామానికి చెందిన రైతు సి.చలపతి ముఖ్యమంత్రికి అర్జీ సమర్పించగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అదే రోజు సాయంత్రం 7 గం. ల కల్లా ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులు రైతు పొలంలో వ్యవసాయ బోరుకు 10హెచ్ పి/30 పంప్ సెట్ ఏర్పాటు చేసి నీరు అందించారు. లబ్ధిదారుడు (రైతు) సి.చలపతి ఆనందం తన మాటల్లో :- నా దేవుడు చంద్రబాబు . . జై చంద్రన్న . . జై జై చంద్రన్న రూ.80 వేలు అప్పు చేసి తన పొలంలో బోరు వేయించానని, డబ్బులు సరిపోక పంప్ సెట్ వేయించలేక పోయానని, పంట మొత్తం ఎండిపోయిందని, ఈ నెల 7 న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పంలో అర్జీ సమర్పించగా ముఖ్యమంత్రి ఆదేశాలతో అధికారులు అదే రోజు రాత్రి 7గం.లకు పంప్ సెట్ బిగించి పొలానికి నీరు అందించారని, నా ఆనందానికి అవధులు లేవని, నా దేవుడు చంద్రబాబు అని రైతు తన అభిమానాన్ని చాటుకున్నారు.

## ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధకశాఖ రాష్ట్ర అడ్వైజర్‌గా డి.కృష్ణమూర్తి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** ప్రజా సంకల్ప వేదిక కార్యదర్శిగా డి కృష్ణమూర్తిని నియమిస్తూ మదిరె రంగ సాయి రెడ్డి నియామక పత్రం అందజేశారు. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన డి. కృష్ణమూర్తి ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక శాఖ రాష్ట్ర అడ్వైజర్‌గా ఎన్నికైనట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రజాసంకల్ప వేదిక ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక స్టేట్ రంగాసాయిరెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా డి కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అడ్వైజర్ గా నియమించిన స్టేట్ ప్రెసిడెంట్ రంగసాయిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అడ్వైజర్ గా తమ మీద నమ్మకం ఉంచి తనకు ఈ పదవి ఇచ్చినందుకు బలోపేతం చేసి ప్రజాసంకల్ప వేదిక అభివృద్ధికి దోహద పడతానని అన్నారు. ప్రజా సంకల్ప వేదికలో అన్ని విధాలుగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని అన్నారు. ప్రజా సంకల్ప వేదిక వారికి అభినందనలు తెలిపారు.

## ఆర్డీ విశ్వనాథ్ నేతృతంలో చిత్తూరు నగరపాలక సంస్థ అవినీతిపై విచారణ

**-గత కమిషనర్ పై ప్రభుత్వానికి అందిన ఫిర్యాదులపై ఐదు రోజులపాటు కొనసాగనున్న ప్రత్యేక దర్యాప్తు**
**- బినామీ టెండర్లపై విచారణ జరిగేనా?**

**చిత్తూరు బ్యూరో మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వ అధికారంలో చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో చోటు చేసుకున్న పలు అవినీతి ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందడంతో పాటు గతంలో చిత్తూర్ నగరపాలక సంస్థ నందు కమిషనర్ గా విధులు నిర్వహించిన అధికారిపై వ్యక్తిగత ఫిర్యాదులు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం చిత్తూరు నగరపాలక సంస్థకు సంబంధించి 2019 నుండి 24 మార్చి వరకు జరిగిన వివిధ పనులకు సంబంధించిన అవినీతి ఆరోపణలపై రీజనల్ డైరెక్టర్ విశ్వనాథ్ నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ మేరకు విచారణ కమిటీ చిత్తూరు నగరపాలక సంస్థలో బుధవారం పురపాలక సంస్థ రీజినల్ డైరెక్టర్ విశ్వనాథ్ విచారణ చేపట్టారు. బుధవారం జరిగిన విచారణలో గత 2019 నుండి నగరపాలక సంస్థలో జరిగిన పనులకు సంబంధించిన వివరాలను సేకరించారు. అలాగే గత నగరపాలక సంస్థ కమిషనర్ పై వచ్చిన వ్యక్తిగత ఆరోపణలు ఫిర్యాదులకు సంబంధించి ఆమె విధులు నిర్వహించిన సుమారు రెండు సంవత్సరాల మూడు నెలలకు సంబంధించిన పనులపై కూడా ఆరా తీశారు అదేవిధంగా ప్రత్యేకించి భారీ స్థాయిలో ఆరోపణలు ఉన్న పలు విభాగాలలో రికార్డులను పరిశీలించి ఆ రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చిత్తూరు నగరపాలక సంస్థను కొంతమంది ఆ ప్రభుత్వానికి చెందిన చోటా నాయకులు నగరపాలక సంస్థ పాలనను తమ చేతుల్లో తీసుకొని ఇష్టానుసారంగా విచ్చలవిడిగా అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు కూడా తెలియ రావడంతో వారిపై కూడా రహస్య విచారణ జరుగుతున్నట్లు తెలుస్తోంది. అలాగే గత నగరపాలక సంస్థ కమిషనర్ ఉన్న సమయంలో వివిధ విభాగాలకు సంబంధించిన హెచ్వోడీ లను సైతం బుధవారం జరిగిన దర్యాప్తులో విచారించినట్లు తెలిసింది. అంతేకాకుండా ఫిర్యాదులు అందని కొన్ని టెండర్లు పై సైతం విచారణ అధికారుల దృష్టికి కొంతమంది తీసుకొచ్చినట్లు తెలుస్తోంది అందులో ప్రధానంగా చిత్తూర్ నగరపాలక సంస్థ కు చెందిన ఫారెస్ట్ సమీపంలోని చెరువులో గుర్రపు డెక్కలను తొలగించేందుకు ఎలాంటి టెండర్లు లేకుండా నామమాత్రపు టెండర్ల ద్వారా వైసిపి పార్టీకి చెందిన ఓచోట కాంట్రాక్టర్కు పలు దఫాలుగా లక్ష రూపాయలు చొప్పున సుమారు 30 లక్షలకు పైగా చెల్లించినట్లు తెలుస్తోంది. సాధారణంగా ఆరోగ్య విభాగానికి సంబంధించిన అధికారులు ఈ టెండర్లను వేయవలసి ఉండగా అటెండర్న్ అప్పట్లో ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఓ మహిళ అధికారి ద్వారా అనధికారికంగా తుతుమాత్రంగా ఎలాంటి బహిరంగ టెండర్ వెయ్యకుండా వేసినట్లు కూడా ఆరోపణలు అందాయి జనన, మరణ ఇతర ధ్రువ పత్రాలకు సంబంధించి నగరపాలక సంస్థకు అందే నిధులను ఇతర వాటికి వినియోగించ కూడదు అని తెలిసిన ఆ నగదును ఇష్టానుసారం వినియోగించినట్లు కూడా ఆరోపణలు గుప్పుమంటున్నాయి . ఇదే రీతిలో అదే సమయంలో చిత్తూరు నగర పాలక సంస్థకు సంబంధించి గత 15 సంవత్సరాలుగా ఉన్న తుప్పు పట్టిన వాహనాలు నగరపాలక సంస్థ షెడ్డులో గల సుమారు కోటి రూపాయలు పైగా విలువచేసే స్క్రాప్ ను సైతం కేవలం రూ.25 లక్షలకు వైసిపికి చెందిన ఆ చోట కాంట్రాక్టర్కు బినామీ పేర్లతో అప్పనంగా అప్పగించి సుమారు 75 లక్షల రూపాయలను నగరపాలక సంస్థకు నష్టం వచ్చేటట్లుగా కూడా చేశారని ఆరోపణలు అప్పట్లో రావడం జరిగింది. వీటితోపాటు చిత్తూరు విజయ డైరీ ప్రైవేట్ సంస్థకు అప్పగించిన అప్పటి ప్రభుత్వం దానిని పునః ప్రారంభించే సమయంలో నగరపాలక సంస్థకు ఎలాంటి సంబంధం లేకపోయినా ఆ డైరీ పరిసర ప్రాంతాలను శుభ్రపరచి ప్లెక్సీలను తదితర వాటిని ఏర్పాటు చేయించేందుకు నగరపాల సంస్థకు సంబంధించిన నిధులలో సుమారు 50 లక్షల రూపాయలను వెచ్చించినట్లు కూడా ఫిర్యాదులు అందాయి. అలాగే నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు అందించే నూనె యూనిఫాంలో విషయంలో కూడా సుమారు రూ.10 లక్షలు అవి నీతి జరిగినట్లు తెలిసింది. ప్రస్తుతం నగరపాలక సంస్థలో జరి గిన అవినీతి అక్రమాలపై జరుగుతున్న దర్యాప్తులో వీటన్నిటిపై కూడా క్షుణ్ణంగా విచారణ చేపట్టి వాటి నిగ్గు కూడా తేల్చవలసిన అవసరం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విచారణ బృందానికి ఎంతైనా ఉందని నగర ప్రజలు ఆశిస్తున్నారు. ఏది ఏమైనా నగరపాలక సంస్థకు చెందిన ప్రజా సొమ్మును గత ప్రభుత్వ హయాంలో అప్పనంగా కాజేసిన అనధికార కాంట్రాక్టర్లు నగరపాలక అధికార సిబ్బందిపై ఈ దర్యాప్తులో చర్యలకు నివేదిక అందించనున్నట్లు తెలుస్తోంది.

## వైకుంఠ ఏకాదశిని జయప్రదం చేయండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని కెవిబి పురం మండలం కాట్రపల్లి గ్రామం శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వైకుంఠనాథ స్వామి దేవస్థానం నందు వైకుంఠ ఏకాదశి మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. 10. 01. 2025 తేది శుక్రవారం ఉదయం ఉత్తర వైకుంఠ ద్వార దర్శనం తదుపరి శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠనాథ స్వామి యొక్క ఉత్సవ మూర్తులను కాట్రపల్లి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించబడును. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ జరుగుతుంది. కావున బీజేపీ, టీడీపీ, జనసేనా నేతలు, కార్యకర్తలు, అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ నాథ స్వామిని ఉత్తర ద్వార దర్శనం చేసుకుని స్వామి వారి ఆశీస్సులను పొంది, తీర్థప్రసాదాలు స్వీకరించగలరని కోరారు.

## నేడు అమ్మవారి హుండీ లెక్కింపు

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** గురువారం ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు హుండీ లెక్కించనున్నారు. గతంలో నవంబర్ నెలలో హుండీ లెక్కింపు జరిగిందని, అప్పటి నుండి 42 రోజుల తర్వాత తిరిగి నేడు లెక్కింపు జరుగుతుందని కార్యనిర్వాహణాధికారి, ఉపకమిషనర్ ఏకాంబరం తెలిపారు.

## ఎస్టీ కాలనీలో వైద్య శిబిరం



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలం ఒకటవ సచివాలయం పరిధిలో గల యస్టి కాలనీలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ జలుబు, దగ్గు, నొప్పులకు, జ్వరాలకు మందులు ఇచ్చారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత వివరించారు. హెచ్‌ఎంపివి వైరస్ వలన కలుగు జ్వరం, లక్షణాలు, నివారణ వివరించారు. ప్రతిరోజూ స్నానం చేయాలని, ప్రతి ఆదివారం గోర్లు కత్తరించు కోవాలని, మరుగుదొడ్లు ఉపయోగించమని చెప్పారు. ఆరోగ్యాంగా ఉన్న పిల్లలు స్కూల్‌కు, అంగన్వాడీకి తప్పక వెళ్లాలని తెలిపారు. పంచాయతీ సిబ్బంది బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేసారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి మహేష్ ,సూపర్ వైసర్ బహవుద్దీన్, వైద్య, పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఐని మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి నేతలు



**పాకాల, మేజర్‌న్యూస్:** పాకాల పోలీస్ స్టేషన్‌లో పాకాల సిఐగా ఎం.సుదర్శన్ ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక టీడీపీ నేతలు మాజీ ఎంపీటీసీ ఇరుగు గురుమూర్తి, మాజీ వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ తలారి బాలశంకర్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శ్యాలువ కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. సిఐ వారితో కాసేపు మాట్లాడి స్థానిక వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హరి, రాజాలు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సు



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** భూ సమస్యలను పరిష్కరించడం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని డిప్యూటీ తహశీల్దార్ రవికుమార్ అన్నారు ఈ సందర్భంగా చౌక్కా మడుగు గ్రామ రెవెన్యూ సదస్సులో మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి పరిష్కరిస్తామని తెలిపారు ఈ సందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కుమార్ చౌక్కా మడుగు గ్రామానికి స్మశానం లేదని ఏరు వంక ను ప్రస్తుతం ఉపయోగిస్తున్నామని దీనిని కూడా ప్రస్తుతం ఫ్యాక్టరీ వారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా రని తెలిపారు గత ప్రభుత్వంలో స్మశానానికి భూమి కేటా యించారు. కానీ స్థలము ఎక్కడని చూపించలేదు దీనిపైన అధికారులు స్పందించి చౌక్కామడుగు గ్రామానికి స్మశానానికి సంబంధించిన స్థలాన్ని చూపించి పరిష్కరించాలని డిప్యూటీ తాసిల్దార్ కి అర్జీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారు రవికుమార్ సర్వేయర్లు ఇతర సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎన్.బి.కె.ఆర్ డిగ్రీ కళాశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు



**కోట, మేజర్‌న్యూస్:** విద్యానగర్ ఎన్.బి.కె.ఆర్ సైన్స్, ఆర్ట్స్ కళాశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పోటీల వల్ల మన తెలుగుతనం ఉట్టిపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ మాట్లాడుతూ పిల్లలకు వాలీబాల్, క్రికెట్, షార్ట్ పుట్, ముగ్గుల పోటీలను నిర్వహించారని తెలిపారు ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీలో భావన, నీలిమ, అఖిల, వైష్ణవి లకు ఫస్ట్ ప్రైజ్ వచ్చినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రాజేష్, లతా, లక్ష్మీ దివ్య, రోషిని తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పూడ్చి ఉదారతను చాటుకున్న స్నేహితులు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వందలాది వాహనాలు తిరిగే రోడ్డు గుంతల మయం కావడంతో చలించిన స్నేహితులు రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి తమ ఊదారతను చాటుకున్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం ఎర్రగుంట సమీపంలో రోడ్డు మధ్యలో గుంతలు ఏర్పడి వాహనదారులకు ఇబ్బందులు కలిగించేవి. ఈ రహదారి మార్గమున తిరుపతికి వెళ్లే వందలాది వాహనదారులు నానా ఇబ్బందులు ఎదుర్కొనేవారు. దీనిని గ్రహించిన స్నేహితులు బుధవారం ఆనంద రెడ్డి, తులసీలు జెసిబి సహాయంతో గుంతలు పూడ్చి తమ ఉదారతను చాటుకోవడంతో పలువురు వారిని అభినందించారు.

## కిషోరి వికాసంపై శిక్షణ



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** కిషోరి వికాసంపై చంద్రగిరి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో తిరుపతి మండలం గ్రామ వార్డు వెల్ఫేర్ అసిస్టెంట్లకు, మహిళా సంరక్షణ కార్యదర్శిలకు, ఏఎన్ఎం, నోడల్ టీచర్లకు లెక్చరర్, వెలుగు సిబ్బందికి, అంగన్వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం తిరుపతి రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. కిషోరీ వికాసం శిక్షణా కార్యక్రమం యొక్క ఉద్దేశం, లక్ష్యాలు, బాలల హక్కులు, బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 నిబంధనలు, కౌమార దశ, రక్తహీనత, రుతుక్రమ పరిశుభ్రత, బాలల అక్రమ రవాణా స్వయం సహాయక బృందాలు, పంచాయతీరాజ్ పాత్ర కిషోర బాలలను మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందని అధికారులు తెలియజేశారు. సైబర్ క్రైమ్ బారిన పడి మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వీరు సామాజిక రుగ్మతల నుంచి బయటపడే విధంగా, అన్ని శాఖలు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. కిషోర బాలలు మంచి మార్గం వైపు నడిచే విధంగా ప్రణాళిక రూపొందించాలని తెలియజేశారు. యుక్త వయసు పిల్లలు సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుదారి పడుతున్నారని వారిని సరి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధనలో పాలుపంచుకోవాలన బాలహిత గ్రామపంచాయతీలను తయారు చేయాలని శిక్షణ కార్యక్రమంలో తెలియ చేశారు. తదుపరి పంచాయితీ స్థాయిలో బాలల సమూహాలను ఏర్పరిచి అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండలం ఎంపీపీ యశోద , ఐసీడీఎస్ సీడీపీవో ప్రదీప, ఏసిడిపిఓ జ్యోతి, ఎంపీడీఓ రామచంద్ర, ఎంఈఓ శంకరయ్య ఏపీఎం నాగేశ్వరావు, మెడికల్ ఆఫీసర్ సుకన్య, నోడల్ టీచర్ జూనియర్ కాలేజ్ లెక్చరర్, ఎన్జీవో, ఐసిడిఎస్ సూపర్‌వైజర్స్ తులసి, అనిత, వాణి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్స్ పంపిణీ

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ యూనియన్ టీచర్స్ ఫెడరేషన్ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తి చేసుకుని కాకినాడ నందు స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లి నందు ఏర్పాటు చేసిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా చౌడేపల్లి మండలం ఎంపీడీఓ ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లి, చారాల,ఏ. కొత్తకోట, మేకల చిన్నేపల్లి, పుదిపట్ల, కాటిపేరి, పరికిదొన, మర్రిమాకులపల్లి, దాదేపల్లి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 400 మంది విద్యార్థులకు, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే తయారు చేయబడిన, స్టడీ మెటీరియల్‌ను ఎంపీడీవో, ఎంఈఓలు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేతుల మీదగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీడీఓ లీలామాధవి మాట్లాడుతూ పిల్లల యొక్క భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలంటే ఇలాంటి పుస్తకాలను, పాఠ్యపుస్తకాలను బాగా చదివి 10వ తరగతి నందు మంచి ఉత్తీర్ణతా శాతం సాధించగలరని తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారులు పిల్లలకు ఈ స్టడీ మెటీరియల్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని, విద్యార్థులు. వీటిని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. చౌడేపల్లి మండలంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందరూ ఇందులో పాల్గొని ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకు, ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ అధ్యక్షులు ఈ. సహదేవయ్య, ప్రధాన కార్యదర్శి జి. లోకనాథ్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్ సుధాకర్, జిల్లా సభ్యులు సి జగన్మోహన్ రెడ్డి, ఎం.ఈశ్వరయ్య, ఎస్ .జగన్ మోహన్ రెడ్డి, కే .శంకరయ్య, డి .రమేష్, పి వెంకటరమణ, జి.బాబు రమేష్, పి.మురళి, టీ మునిరత్నం, ఈశ్వరయ్య, బి.మురళి, సోమశేఖర్ అమర్నాథ్ రెడ్డి, యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## జిల్లా స్థాయి జానపద నృత్యంలో ప్రథమ స్థానం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కమ్మపల్లి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ లో జిల్లాస్థాయి జరిగిన రాంగోత్సవాల్లో పోటీల్లో జానపద నృత్య లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల కమ్మపల్లి రామచంద్రాపురం మండలం వచ్చినట్లు డైట్ ప్రధాన ఆచార్యులు డాక్టర్ శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యం వెలుగు తీసేందుకే ఇటువంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రంగోత్సవంలో 2024- 25 ఐదు అంశాలపై పోటీ నిర్వహించగా ఈ పోటీలకు జిల్లావ్యాప్తంగా 70 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. రోల్ పేలో ఐశ్వర్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పచ్చి కాపల్లం, రంగోలి పొజిల్లందు హేమశ్రీ బృందం ఆదర్శ పాఠశాల డైట్, డిజిటల్ పోస్టర్ పోటీలను ధనశ్రీ, బృందం బాలికల ఉన్నత పాఠశాల, ఫోక్ డాన్స్ పోటీలు ఉమాదేవి బృందం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమ్మపల్లి, డ్రాయింగ్ పోటీలు సౌమ్య ప్రీతి, జడ్పీ హైస్కూల్ కొత్తపల్లి మిట్ట, స్లోగన్ పోటీలు జయశ్రీ జడ్పీ హైస్కూల్ సంతవేలూరు వరదయ్యపాలెం, వ్యాసరచన పోటీల్లో హాసిని జడ్పీ హైస్కూల్ చిత్తూరు, కిస్ పోటీలకు ఝాన్సీ నిచితా జడ్పీ హైస్కూల్ సంతవేలూరు, ఈ పోటీలలో ప్రథమ స్థానం పొందిన వారు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






## అగ్నిప్రమాదంలో పూరిళ్లు దగ్ధం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అద్దేపల్లి గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో నాలుగు పూరిళ్లు దగ్ధం అయ్యాయి. బుధవారం సాయంత్రం అద్దేపల్లి గ్రామంలోని గిరిజన కాలనీలో వంట చేసుకుంటున్న సమయంలో మంటలు సూరుకు అంటుకుని దగ్ధమై పక్కనే ఉన్న మరో మూడు ఇళ్లు కూడ పూర్తిగా కాలిపోయాయి. స్థానికి అగ్నిమాపక శాఖ కు సమాచారం ఇవ్వడంతో కోట అగ్నిమాపక శాఖాధికారి సుబ్బయ్య అద్వర్యంలో అద్దేపల్లి చేరుకుని మంటలను అదుపు చేయడంతో మరిన్ని గృహాలకు మంటలు అంటుకోకుండా కాపాడినట్లైంది. సమాచారం అందుకున్న గ్రామ రెవెన్యూ అధికారి కిరణ్మయి అక్కడకు చేరుకుని వివరాలు ఉన్నతాధికారులకు అందచేశారు. ఇళ్లు పూర్తిగా కాలి పోవడంతో కట్టు బట్టలతో నిలిచినకుందకూరు సుమన్, కుందకూరు నవీన్, కుందకూరు మేరీ, శిరసనంబేటి లక్ష్మయ్యలకు చెందిన పూరిళ్లు దగ్ధమైనట్లు విఆర్ఓ తెలిపారు. కట్టు బట్టలతో నిలిచిన గిరిజన కుటుంబాలకు దువ్వూరు చిరంజీవిరెడ్డి ఆపన్న హస్తం అందించారు.

# యాదమరిలో కేంద్ర కరువు నిర్ధారణ బృందం పర్యటన

**- ఖరీఫ్ పంటలు రైతులు నిండా నష్టపోయారు నిజమే...**
**- కేంద్ర ప్రభుత్వం దృష్టికి నివేదిక సమర్పిస్తాం..**
**- కరువులు జయించాలంటే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలి**
**- జాతీయ కేంద్ర కరువు నివారణ కమిటీ డైరెక్టర్ డాక్టర్ ప్రదీప్ కుమార్**
**- కేంద్ర కరువు నివారణ బృందంకు యాదమరి రైతుల వినతి**



**యాదమరి, మేజర్‌న్యూస్:** రైతులు వర్షాధారుల పంటలే పైన ఆధారపడకుండా వర్షాలు తక్కువగా ఉన్న అంతర పై పంటలపై దృష్టి సాధించినట్లయితే ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చునని కేంద్ర కరువు నివారణ కమిటీ బృందం సభ్యులు రైతులకు సూచించారు.



బుధవారం యాదమరి లోకేంద్ర కరువు నిర్ధారణ కమిటీ (ఇంటర్ మినిస్ట్రీల్ సెంట్రల్ టీం) కమిటీ సభ్యులు కోనాపల్లి రైతు సేవ కేంద్రం పరిధి లో పర్యటించారు. జాతీయ కరువు బృందం సభ్యులు డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో 16 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని అందులో మూడు మండలాలు మధ్యస్థకరు మండలం గా ఉందని మండలాల్లో నెలకొన్న తీవ్ర కరువు దృష్ట్యా రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కరువు పరిస్థితిని అంచనా వేసేందుకు జిల్లాకు వచ్చామని చిత్తూరు జిల్లాలోని రైతుల పొలాలను పరిశించిన తర్వాత సకాలంలో వర్షాలు పడకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని బృందం సభ్యులు అభిప్రాయపడ్డారు. ప్రతి సంవత్సరం రైతులు వర్షాధార పంటగా వేరుశనగ వేస్తూ నష్టపోతున్నారని తక్కువ వర్షపాతం లో పండే పంటల వైపు దృష్టి సారించాలన్నారు.ప్రత్యామ్నాయ పంటలుగా అంతర పంటలను సాగుచేసుకుని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా దృష్టి సారించాలని సూచించారు. అనంతరం ఖరీఫ్ 2024 నందు వేరుశనగ పంట సాగు చేసిన రైతుల పొలాలను సందర్శించారు. కోనాపల్లి గ్రామంలోని తంగమణి, రైతుల పొలాలను సందర్శించారు. కేంద్ర కమిటీ సభ్యులు రైతులతో వివరాల అడిగి తెలుసుకున్నారు. వేరుశనగ పంట విద్య అందుకు ఎంత ఖర్చు పెట్టారు, ఎంత దిగుబడి వచ్చింది,పంట దిగుబడి రాకపోవడం సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర బృందం కోనపల్లి గ్రామంలోని చిట్టి బాబు పొలాన్ని పరిశీలించారు. ఆయన కేంద్ర బృందం దృష్టికి ఆయన ఆవేదన వెల్లబుచ్చాడు. వేరుశనగ పంట చేతికి రాకపోవడంతో వేరుశనగ తీగలను సైతం పొలంలోని వదిలేసిన దాన్ని బృందం సభ్యులకు చూపించాడు. ఈ కార్యక్రమంలో ఇంటర్ మినిస్ట్రీ రియల్ సెంట్రల్ టీం సభ్యులు డాక్టర్ ప్రదీప్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ దీపాం కర్ సెట్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ కమిషనర్ మన్నాజీ ఉపాధ్యాయ, డైరె క్టర్ వాటర్ గ్రౌండ్ డిపార్ట్మెంట్, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, ఆర్డీవో శ్రీనివాసులు, వెటర్నరీ జెడి ప్రభాకర్, ఈ ఆర్డబ్ల్యూఎస్ నరేంద్ర కుమార్, జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి గోవర్ధన్ రెడ్డి, డిరిగేషన్ ప్రసాద్, ఆర్డబ్ల్యూసీ రవికుమార్, ఏడిఏ ఉమా, శివకుమార్ సెరికల్చర్ అధికారి శ్ మోహన్ బాబు , తాసిల్దార్ పార్థసారథి ఎంపీడీవో వేణు, వ్యవసాయ అధికారి చరిత, ఏపీవో బాల, శోభారాణి, ఆర్డబ్ల్యూ ఏ ఈ ఉషారాణి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మొరార్జీ, కార్యదర్శి రబ్బీ, అమర్నాథ్ నాయుడు, వ్యవసాయ శాఖ ఆర్డబ్ల్యూఎస్ ఇరిగేషన్ ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వోకు టీడీపీ నేత సన్మానం



**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండలంలోని ముమ్మాయిపాలెం గ్రామ పంచాయతీలో జరిగిన రెవెన్యూ సదస్సులో తెలుగుదేశం పార్టీ నాయకులు శంకు మహేంద్ర బుధవారం ఎమ్మార్వో పద్మావతిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఎమ్మెల్యే విజయ శ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ భూతగదాలు లేని ఆంధ్రప్రదేశ్‌ను చూడాలన్నదే ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి అభిమతం అన్నారు. గ్రామాల్లో అన్నదమ్ములు లాగా కలిసి ఉండే ప్రజల మధ్య భూ తగాదాల వల్ల కక్షలు కార్పన్యాలు ఏర్పడుతున్నాయని, ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలను పూర్తిగా పరిష్కరించి, ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించి గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నా రు.ప్రజలందరూ ఈ రెవెన్యూ సదస్సులను ఉపయోగించుకొని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూనే, మరోవైపు సంక్షేమం వైపు ప్రత్యేక దృష్టి సారించారని, దేశంలోనే విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.

# తాగునీటి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే భాను



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపల్ పరిధిలో నున్న భీమానగర్‌లో తాగు నీరు పరిష్కారం కోసం బోరు వేయించాలని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌కి విజ్ఞప్తి చేసిన నగరి మున్సిపాలిటీ చెందిన భీమానగర్ ప్రజలు వెంటనే స్పందించి రూ. 4:50 లక్షల తుడా నిధులు మంజూరు చేయించారు. అనంతరం రిగ్ బోర్‌తో డ్రిల్లింగ్ వేస్తుండగా నీరు పుష్కళంగా రావడంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

# మాజీ సీఎం వైఎస్ జగన్‌ని కలిసిన వైసీపీ మండలాధ్యక్షుడు



**ఓజిలి, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో మండల వైసీపీ అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి బుధవారం తాడేపల్లి పార్టీ కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి తమ ప్రియతమ నాయకుడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సంజీవన్న సారథ్యంలో పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేస్తామని తెలిపారు మాజీ సీఎం జగన్మో హన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయ్యేందుకు రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మండల వైసీపీ బలోపేతానికి గట్టిగా కృషి చేస్తామని, మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# రెవెన్యూ సదస్సులతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

**- ముమ్మాయిపాలెం ఆయకట్టు అధ్యక్షులు రావుల భాస్కర్ గౌడ్**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రెవెన్యూ సదస్సులతో గ్రామాల్లో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ముమ్మాయి పాలెం ఆయకట్టు అధ్యక్షులు రావుల భాస్కర్ గౌడ్ అన్నారు. మండలంలోని ముమ్మాయిపాలెం పంచాయతీలో బుధవారం ఎమ్మార్వో అరవ పద్మావతి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఎమ్మెల్యే విజయశ్రీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు రావుల భాస్కర్ గౌడ్ రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సీఎం చంద్ర బాబు నాయుడు ఆదేశాలతో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ ఉపయోగి చుకో వాలని అన్నారు. రెవెన్యూ సమస్యలు ఏమున్నా ప్రజలు అధికారులు చుట్టూ తిరగకుండా అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరించే విధంగా సదస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో రెవెన్యూ పాస్ పుస్తకాలపై జగన్ మోహన్ రెడ్డి ఫొటో వేసుకునే వారిని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం రాజా ముద్రతో పాస్ పుస్తకం అందజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నేడు ఎంపీపీ రెడ్డెప్ప అధ్యక్షతన పెద్దపంజాణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు జరుగుతుందని ఎంపీడీఓ బాలాజీ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అందరూ ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

# ద్విచక్ర వాహనాలను ఢీకొన్న స్కూల్ బస్సు

**- ఇద్దరికి తీవ్ర గాయాలు**

**పెనుమూరు మేజర్‌న్యూస్:** ఓ ప్రైవేట్ స్కూలు బస్సు రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొనడంతో తీవ్ర రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన పెనుమూరు మండలంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసుల కథనం మేరకు వివరాల్లో ఉన్నాయి మండలంలోని పెనుమూరు చిత్తూరు మార్గమధ్యలోని బీసీ కాలనీ సమీపంలో చిత్తూరు నుండి పెనుమూరు వైపు వస్తున్న తిరుపతి పట్టణానికి చెందిన షల్ట్ ది స్కూల్ బస్సు ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనం ఢీకొనడంతో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సోమనందాపురం గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి శ్రీనివాసులకు(45) మరో దురు చక్రవాహనం చార్వగాని పల్లి గ్రామానికి చెందిన విష్ణు(36) లు పెనుమూరు నుండి చిత్తూరు రోడ్డు వైపుకు వస్తూ ఉండగా ఎదురుగా వస్తున్న షల్ట్ ది స్కూల్ బస్సు ఢీకొనడంతో తీవ్ర ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో శ్రీనివాసులు, విష్ణువులకు బలమైన గాయాలు కావడంతో స్థానికులు హుటాహుటిన క్షతగాత్రులను శ్రీనివాసులు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి కి, విష్ణును పెనుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ఈ ప్రమాదంలో విష్ణువు కాలు విరిగింది. శ్రీనివాసులకు బలమైన కాయలు కావడంతో మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పెనుమూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.







# ప్రగతి ప్రదాతలకు ప్రణామాలు : టీడీపీ బీసీ విభాగం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వికాసం వైపు పరిగెత్తిస్తున్న ఎన్డీయే కూటమి ప్రగతి ప్రదాతలకు ప్రణామాలు తెలియజేస్తు న్నామని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకు జరగని విధంగా సుమారు రెండు లక్షల కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంఖు స్థాపనలను ప్రారంభోత్సవ కార్యక్రమాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతులు మీదుగా ఈరోజు విశాఖపట్నంలో నిర్వహిస్తున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక పూసల వీధి కూడలిలో తెలుగుదేశం పార్టీ నాయకులు స్వీట్లు పంచిపెట్టారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకలో 1200 ఎకరాలలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ను సుమారు లక్షా ఎనభై ఐదు లక్షల కోట్ల రూపాయల భారీ పెట్టుబడితో ఏర్పాటు చేసి, ఇక్కడి నుంచి నిత్యం 1500 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ను దేశ,విదేశాలకు ఎగుమతి చేయబోయే ప్రాజెక్టును ప్రధాని మోడీ ప్రారంభించడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతికి ఇది ఎంతగానో దోహదపడుతుందని కొనియాడారు. దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేయబోయే మూడు భారీ బల్క్ డ్రగ్ పార్కులలో ఒకదానిని మన రాష్ట్రంలో 1, 800 కోట్ల రూపాయల పెట్టుబడితో ఉమ్మడి విశాఖ జిల్లా నక్కపల్లి మండలంలో నెలకొల్పడానికి శంఖుస్థాపన చేయడం ఔషధ రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనేక నూతన ఆవిష్కరణలకు వేదిక కానుందని కొనియాడారు. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన సగటు ఆంధ్రుడి కల అయిన విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు సాకారమై, ప్రధాన కార్యాలయ భవనాలకు శంఖుస్థాపన చేస్తుండటం తెలుగువారికి, ప్రత్యేకించి ఉత్తరాంధ్ర ప్రజానీకం ఆనందానికి అవధుల్లేవని తెలిపారు. అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతి జెడ్ స్పీడుతో పరుగెత్తుతోందని, చంద్రబాబునాయుడు. పవన్ కళ్యాణ్ ఎప్పటికప్పుడు ప్రధాని మోడీతో సమన్వయం చేసుకుంటూ కేంద్రం నుండి రాష్ట్రానికి రావలసిన నిధులను, ప్రోత్సాహక పెట్టుబడులను రాబట్టడం శుభ పరిణామం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి, తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ వైస్ ఛైర్మన్ షేక్ ఖాదర్ బాషా, తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్, మణి, రామచంద్రయ్య, కృష్ణమూర్తి, శేఖర్, శివ, రమేష్, శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా, నూర్ మొహమ్మద్, సులేమాన్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో టోకెన్ లేని భక్తులకు దర్శనాలు ఉండవు

**ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు సామన్య భక్తులకు పెద్దపీఠ**

**జనవరి 9న భక్తులు సంయమనంతో టోకెన్లు తీసుకోవాలని విజ్ఞప్తి**

**టోకెన్లు, టికెట్లపై నిర్దేశించిన తేది, సమయం ప్రకారం మాత్రమే**

**దర్శనాలకు రావాలని భక్తులకు సూచన టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు**



**తిరుమల, మేజర్‌న్యూస్:** వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో టోకెన్ లేని భక్తులకు దర్శనాలు ఉండవని టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు స్పష్టం చేశారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో బుధవారం ఉదయం ఆయన వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ వైకుంఠద్వార దర్శన రోజుల్లో టోకెన్ లేని భక్తులు తిరుమలకు వస్తే దర్శనాలు చేయించడం సాధ్యం కాదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సామాన్య భక్తులకు పెద్దపీట వేసేందుకు పదిరోజుల పాటు సిఫార్సు లేఖలు స్వీకరించబడవని చెప్పారు. జనవరి 9వ తేది తిరుపతిలోని 8 కేంద్రాల్లోని 90 కౌంటర్లలో, తిరుమలలో ఒక కేంద్రం(తిరుమల స్థానికులకు మాత్రమే)లోని 4 కౌంటర్లలో భక్తులకు 10, 11, 12వ తేదీలకు సంబంధించి 1.20 లక్షల ఎస్ఎస్‌డీ టోకెన్లు జారీ చేస్తామని, భక్తులు సంయమనంతో టోకెన్లు పొందాలని కోరారు. 13వ తేది నుండి 19వ తేది వరకు ఏరోజుకారోజు టోకెన్లు జారీ చేస్తామని వెల్లడించారు. పది రోజుల పాటు వైకుంఠ ద్వారాలు తెరిచి ఉంటాయి కాబట్టి భక్తులెవ్వరూ అధైర్యపడకుండా టోకెన్లు పొందాలని సూచించారు. భక్తుల ఆరోగ్య భద్రత దృష్ట్యా మాస్కులు ధరించి తిరుమలకు రావాలని విజ్ఞప్తి చేశారు. జనవరి 10వ తేది ఉదయం 4.30 గంటలకు ప్రోటోకాల్ దర్శనాలు ప్రారంభమవుతాయని, ఆ దర్శనాలు పూర్తికాగానే 8గంటలకు సర్వ దర్శనాలు ప్రారంభమవుతాయని చెప్పారు. వైకుంఠ ఏకాదశి ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామివారు స్వర్ణరథంపై ఆలయ నాలుగుమాడ వీధులలో ఊరేగుతారని, అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి 4గంటల వరకు మలయప్పస్వామి వాహన మండపంలో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. జనవరి11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.పదిరోజుల పాటు ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్, వృద్ధులు, చంటిపిల్లలు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, ఇతర ప్రత్యేక దర్శనాలు రద్దు చేసినట్లు చెప్పారు. తిరుమలలో వసతి గదులు తక్కువగా ఉన్న కారణంగా దర్శన టోకెన్లు కలిగిన భక్తులను మాత్రమే క్యూలైన్లలోకి అనుమతిస్తామన్నారు. పదిరోజుల పాటు తిరుమలలో వసతి గదుల ఆన్‌లైన్ బుకింగ్ రద్దు చేసి సీఆర్వో వద్ద సామాన్య భక్తులకు వసతి గదులు కేటాయిస్తామన్నారు. భక్తులు క్యూలైన్లలో వేచి ఉండే సమయాన్ని నివారించేందుకు తమకు కేటాయించిన తేది, సమయానికే దర్శనానికి రావాలని విజ్ఞప్తి చేశారు. దాదాపు 7 లక్షల మందికి పైగా వైకుంఠద్వార దర్శనాలు చేసుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.వీఐపీలకు జారీ చేసిన టికెట్లపై ముద్రించిన పార్కింగ్ వివరాల మేరకు తమకు కేటాయించిన సమయానికే వాహనాల్లో రావాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. తిరుపతిలో సర్వదర్శన టోకెన్ల జారీ కేంద్రాల్లో, తిరుమలలో భక్తులకు ఇబ్బంది లేకుండా దాదాపు 3వేల మంది పోలీసులు, 1550 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బందితో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. తిరుమలలో 2770 సీసీ కెమెరాలు, తిరుమల, తిరుపతి కౌంటర్లలో అదనంగా 50కెమెరాలతో భద్రతా పర్యవేక్షించనున్నట్లు తెలియజేశారు. వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు నిరంతరాయంగా మంచినీరు, అన్న ప్రసాదాలు పంపిణీ చేస్తామన్నారు. విద్యుత్, పుష్పాలంకరణపై ప్రత్యేక దృష్టి పెట్టి మైసూర్ దసరా ఉత్సవాల్లో విద్యుత్ అలంకరణ చేపట్టే నిపుణులతో ఈ ఏడాది ప్రత్యేక విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. క్యూలైన్ల నిర్వహణ, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. టీటీడీ సమాచార కేంద్రాలు, ఎస్వీబీసీ చానళ్లు, ఎస్వీబీసీ రేడియో, ఆల్ ఇండియా రేడియో, టీటీడీ వెబ్ సైట్స్, టీటీడీ సోషియల్ మీడియా ద్వారా భక్తులకు అవసరమైన సమాచారాన్ని విస్తృత ప్రచారం చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అదేవిధంగా తిరుపతిలోను, తిరుమలలోను అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, భాను ప్రకాశ్ రెడ్డి, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈఓలు లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## వెంకటరమణారెడ్డి అంతిమయాత్రలో

# జనసంద్రమైన రామారెడ్డిపాళెం

**ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోన్ రెడ్డి నివాళి**

**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం సీనియర్ నేత తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు సన్నారెడ్డి వెంకటరమణారెడ్డి అంతిమయత్రతో రామారెడ్డిపాళెం జనసంద్రమైంది. బుధవారం సాయంత్రం ఎస్‌వి.రమణారెడ్డికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

మంగళవారం రాత్రి హఠాన్మరణం చెందిన ఎస్‌విఆర్ భౌతిక కాయానికి సర్వేపల్లి ఎంఎల్‌ఏ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పార్టీ కండువ కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. సోమిరెడ్డి మాట్లాడుతూ రమణారెడ్డి మృతి పార్టీకే కాకుండా వ్యక్తిగతంగాను తీరని లోటని తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. బుధ వారం సాయంత్రం జరిగిన ఎస్‌విఆర్ అంతిమయాత్రలో స్వగ్రామంతో పాటు చుట్టు పక్క గ్రామల ప్రజలు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# దిగ్విజయంగా ముగిసిన వ్యక్తిత్వ వికాస సదస్సు

**యువత జీవితాలకు దిశా నిర్దేశం చేసిన వక్తలు**

**యువత భవిష్యత్తు సమాజ శ్రేయస్సుకు దిక్సూచి కావాలి**

**యువతకు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు పిలుపు**



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** విలువలతో కూడిన విజ్ఞానంతో పాటు క్రమశిక్షణతో సన్మార్గంలో పయనిస్తూ ఉన్నత లక్ష్యాలు సాధనతో యువత సమాజ శ్రేయస్సుకు దిక్సూచికలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ యువతకు పిలుపు నిచ్చారు. డాలర్స్ గ్రూప్ ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మెగా ఇంపాక్ట్ అధ్వర్యంలో గత రెండు రోజుల పాటు మహతి కళాక్షేత్రంలో చేపట్టిన ఉచితవ్యక్తిత్వ వికాస సదస్సు బుధ వారంతో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ యువతనుద్దేశించి ప్రసంగించారు. సాధించాలనేసంకల్పం ఉంటే అనుకున్న లక్ష్యాలను చేరుకోవడం సులభతరమన్నారు. విద్యావిజ్ఞానంతో పాటు సామర్థ్యం, నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే యువత ఉజ్వలభవిత సుసాధ్యమన్నారు. విద్యావంతులైన యువతలో నైపుణ్యాలను మెరుగు పరిచి వారి ఉన్నతికి తోడ్పడాలనే లక్ష్యంగా డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్ దివాకర్ రెడ్డి మేధస్సు కలిగిన ప్రముఖ వ్యక్తిత్వ వికాసనిపుణుల ద్వారా శిక్షణ కల్పించడం స్ఫూర్తిదాయకమన్నారు.



ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ జీవితాలను విచ్ఛిన్నం చేసే డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల యువత జాగృత వహించి, మానవీయతా దృక్పథంతో తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఎంతో శ్రమతో బిడ్డల ఉన్నతిని ఆకాంక్షించే తల్లిదండ్రుల కలలను సాకారం చేసే దిశగా యువతీ యువకులు ముందడుగు వేసి ఉత్తములుగా ఎదగి సమాజ శ్రేయస్సులో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. అనంతరం సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ దేశ భవిషత్లో యువత ఎంతో కీలక మని తెలిపారు. అయితే నేటి ఆధునిక సమాజంలో సోషియల్ మీడియా, డ్రగ్స్, రీల్స్ వంటి యువతను మానసికంగా దెబ్బతీస్తోందన్నారు. వీటి పట్ల యువత జాగృతతో ఉంటూ జీవిత లక్ష్య సాధనలో ముందడుగు వేయాలన్నారు. దేశ ప్రగతిలో స్ఫూర్తిదాతలైన వివేకానంద, ఆదిశంకరాచార్య, రామానుజ, భగత్ సింగ్, సుఖేవ్ వంటి మహనీయుల జీవితాలను ఆదర్శకంగా తీసుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం ప్రముఖ వ్యక్తిత్వవికాస నిపుణుడు శ్రీపాదమ్ మాట్లా డుతూ యువత ఉజ్వల భవితకు మార్గదర్శకాలను దిశా నిర్దేశం చేశారు. అనంతరం డాలర్ గ్రూప్ అధినేత డాలర్ దివాకర్రెడ్డి అతిధులును, వక్తలను ఘనంగా సత్కరించి అభినందించారు. యువత భవితను కాంక్షిస్తూ తాము. నేపట్టిన సదస్సు విశేష స్పందన లభించడం అభినందనీయమన్నారు. భవిషత్లో మరిన్ని స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలతో సమాజ హితం కోసం కృషి చేస్తామని తెలిపారు. రెండు రోజుల పాటు సాగిన వ్యక్తిత్వ వికాస సదస్సుకు ఉమ్మడి చిత్తూరు జిల్లానుంచి అధికసంఖ్యలో యువతీ యువకులు పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## జూనియర్ కాలేజిలో తల్లిదండ్రుల సమావేశం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న ప్రభుత్వం కాలేజి లో ఇంటర్మీడియట్ చదువు చున్న విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించే విదంగా ప్రణాళికలతో కృషి చేస్తున్నట్లు ఆర్ కే ఎస్ ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ స్వరూప పేర్కొన్నారు. బుధవారం కళాశాలలో చదువుతున్న తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడరు. విధార్థుల ఇంటి వద్ద పిల్లల చదువు పట్ల శ్రద్ధ చూపాలని ఆమె కోరారు. డాక్టర్ కమలాకర రెడ్డి మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రతేక శ్రదతో ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు లెక్చరర్స్ రాజేష్ కుమార్ కృష్ణాకిషోర్ మాధవనాయుడు లక్ష్మి రాజేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రాథమిక పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు జనసేనలోకి చేరిక



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని పాదిరి కుప్పం పంచాయతీలో ఉన్న ప్రాథమిక పాఠశాల యాజమాన్య కమిటీ సురేష్ బాబు తిరుపతి జనసేన పార్టీ కార్యాలయంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు మరియు పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల వెల్ఫేర్ సహకార ఆర్థిక సంస్థ స్టేట్ డైరెక్టర్, జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం మండలం ఇన్చార్జి మరియు ఉపాధ్యక్షులు విజయ్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ,టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు లోకేష్, మండల కార్యదర్శి గురుమూర్తి, నాయకులు యతీంద్ర పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఘన సన్మానం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ విఎం థామస్‌ను బెంగళూరు విమానాశ్రయంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తానూరు శివ వారి మిత్రబృందం లోకేష్, దిలీప్ కుమార్, అమర్నాథ్, ఢిల్లీ బాబు కపిలేశ్వర్ దేవరాజులు సురేష్ గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీడీవో చంద్రమౌళి అన్నారు. కార్వేటినగరం మండల కత్తిర పల్లి, ఆలత్తూరు, ఆర్ కే వి బి పేట, ఎర్రమరాజు పల్లి, సిడి కండిగ పంచాయతీలలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులు వీధి దీపాలు ఏర్పాటు చేయడం వంటి పనులను ఎంపీడీవో చంద్రమౌళి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కార్యదర్శులకు సూచించారు. తాగునీటి ట్యాంకులు ప్రతినెల ఒకసారి క్లోరినేషన్ చేయాలన్నారు. మురికి కాలువలు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్రీహోల్డ్ ఫైళ్ళను తొందరగా చేయండి



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలో గల 19 మంది గ్రామ రెవెన్యూ అధికారులతో సమావేశంను తహశీల్దార్ హనుమంతు ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభత్వం అమలు చేస్తున్న ఫ్రీహోల్డ్ ఫైళ్ళను వేగవంతం చేయాలని, ఏవైనా అభ్యంత రాలు వచ్చినవాటిని పరిశీలించి, గ్రామస్థాయిలో విచారణ చేసి పూర్తిచేయాలని తహశీల్దార్ తెలియజేశారు.

## పుదిపట్లలో ముగిసిన అథ్లెటిక్ మీట్




**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలం లోని పుదిపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పుంగనూరు జోన్ క్రీడల్లో భాగంగా పుదిపట్ల వేదికగా అథ్లెటిక్స్ మీట్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకి సంబంధించిన పాఠశాలల నుండి నాలుగు వందల మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. అందులో అన్ని ఈవెంట్స్ పూర్తైనాయి. వాటిలో ప్రథమ ద్వితియ,తృతియ స్థానాలలో వచ్చిన వారికి బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. సీనియర్ బాయ్స్ 100 మీటర్స్ నాయుడు(సదుం), సుహేబ్(చౌడేపల్లి) మహమ్మద్ (పుదిపట్ల) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విశ్రాంతి వ్యాయామ ఉపాధ్యాయులు టి రామచంద్ర, టి వెంకటేష్, కరుణాకర్, చిన్నప్ప, రాజేంద్ర, నితిన్, ఉమా, శారద, నీలవేణి, మృదుల, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** 1982. 83వ సంవత్సరం పూర్వ విద్యార్థులుగా ఏర్పేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని విశ్రాంత ఉపాధ్యాయులైన గంగిరెడ్డి హిందీ ఉపాధ్యాయులు, తులసీరామ్ డ్రాయింగ్ మాస్టారు ,చంద్రశేఖర్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు ముందుగా ఘనంగా సత్కరించడం జరుగింది. ఇలాంటి కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులందరూ కలిసి మమ్మల్ని ఘనంగా సన్మానించడాన్ని హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన గంగిరెడ్డి ఎప్పుడో మేము అందించిన విద్యను అందించిన విద్యార్థులు మరిచిపోకుండా మమ్మల్ని జ్ఞాపకం చేసుకొని ఇలా సన్మానించటం ఎంతో ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అటు తర్వాత మాట్లాడిన తులసీరాం మాట్లాడుతూ నేటి విద్యార్థులు నేర్చుకోవాల్సింది ఎంత ఉందని ఆ రోజుల్లో మేము కొట్టినా తిట్టినా మమ్మల్ని గొప్పగా సన్మానించడం మాకు ఎంతో గొప్పగా ఉందని అన్నారు . చివరిగా మాట్లాడిన చంద్రశేఖర్ ఆ రోజుల్లో విద్యార్థులపై మేము రకరకాల దండనలు విధించే వారమని అయినా మమ్మల్ని సన్మానించటం చూస్తుంటే అప్పట్లో మేము చేసిన దండన ఎంత మాత్రము వృథా కాలేదని వివరించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం తో పాటు ప్రజా కళావేదిక సంయుక్తంగా నిర్వహించిన గత సంవత్సరం నవంబర్లో వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 516 రూపాయలు మేమెంటో సర్టిఫికెట్, రెండవ బహుమతి కింద 316 రూపాయలు మూడవ బహుమతి కింద 216 రూపాయలు అలాగే మరో ఇరువురికి కన్సోలేషన్ బహుమతులు కూడా ఇవ్వడం జరిగింది వీరందరికీ ప్రైస్ మనీ తో పాటు మెమెంటో సర్టిఫికెట్ విధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అదే కళాశాల ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ ఇంతటి మంచి కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు, ప్రజా కళావేదిక సంయుక్తంగా కలిసి చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రజా కళావేదిక వ్యవస్థాపకులు అరవ జయపాల్, మరో మిత్రులు కృష్ణమాచార్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం చాలా గొప్పగా ఉంది అన్నారు. చివరిగా మాట్లాడిన అరవ జయపాల్ దాతల సహాయంతో చేస్తున్న ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏర్పాటు జిల్లా పరిషత్ స్కూల్లో పూర్వ విద్యార్థులు సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మా గురువులైన వారిని కూడా సన్మానించడం అందులో భాగమే అని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు . జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు అందర్నీ కూడా ఈ కార్యక్రమం ద్వారా సన్మానించడం జరిగింది. అందుకు వారందరూ కూడా పూర్వ విద్యార్థులను అందరిని కూడా అభినందించారు.

# కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాను భర్తరఫ్ చేయాలి

**కుప్పం, మేజర్‌న్యూస్:** పార్లమెంటు సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబురావు అంబేద్కర్ పైన అనవసర వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని చిత్తూరు జిల్లా డిసిసి అధ్యక్షులు పోటుగారి భాస్కర్ బుధవారం డిమాండ్ చేశారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాలు మేరకు ఆంధ్రప్రదేశ్ పిసిసి ప్రెసిడెంట్ షర్మిలా రెడ్డి నిర్దేశంలో చిత్తూరు జిల్లా డిసిసి ప్రెసిడెంట్ పోటుగారి భాస్కర్ చిత్తూరు జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఈ మేరకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం కుప్పం పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కుప్పం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల గోపి, నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తల నేతృత్వంలో అమిత్ షా ను భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు గత నెల డిసెంబర్ 17న పార్లమెంటులో కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అంద౯జేశారు.



ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా డిసిసి చైర్మన్ పోటుగారి భాస్కర్ మాట్లాడుతూ ఈరోజు బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని నిర్మించిన నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తులనాడే విధంగా మాట్లాడుతూ పార్లమెంటులో ఆయన పట్ల అపహస్యంగా మాట్లాడడం క్షమించదానికి నేరం అన్నారు. మతతత్వ పార్టీగా పేరుగాంచిన బిజెపి నేతలు ఇటీవల భారత రాజ్యాంగ నిర్మాతపై అవార్కులు చవాకులు పెళ్లడం దేశ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తాము కాంగ్రెస్ పార్టీ తరపున సమైకత్వాన్ని కాపాడుతూ భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కూటమినేతలుగా చలామణి అవుతున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ అమిత్ షా వ్యాఖ్యలను ఎందుకు ఖండించలేదని అంటే వారికి భారత రాజ్యాంగం పైన గౌరవం లేదా అని సూటిగా ప్రశ్నించారు. కుప్పం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల గోపి మాట్లా డుతూ రాజ్యాంగ నిర్మాత భారతదేశ రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి అన్ని సామాజిక వర్గాలకు దేవుడిగా పెరుగాంచిన ప్రపంచంలోనే అత్యంత విద్యావేత్త బిఆర్ అంబేద్కర్ పై పార్లమెంటు సాక్షిగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు చేయడం గర్హనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కుప్పం మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షుడు వివిధ విభాగాల కాంగ్రెస్ శ్రేణులు. పి.మునస్వామి, ఎన్.నిజాం. కృష్ణప్ప. తిమ్మప్ప. జై ప్రకాష్.సుందర మూర్తి. ముని వెంకట్. కట్టు. కుప్పం నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు ఇమ్రాన్. ముని రామయ్య పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీ అభివృద్ధిపై జిల్లా వక్ఫ్‌బోర్డ్ అధికారి చర్చ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా వర్క్ బోర్డు ఆఫీసర్ తో రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ.ప్రభుత్వం నుంచి వచ్చే పలు అభివృద్ధి ప ధ:ి కా ల ెప్పై



చర్చించడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీలకు వచ్చే సంక్షేమ పథకాలపై జిల్లా వక్ఫ్ బోర్డు ఆఫీసర్ గౌస్ భాషతో ఇమాములకు. మౌజన్ లకు వచ్చే జీతభత్యాలు గురించి. మసీదులా ఆదాయాన్నిబట్టి ప్రభుత్వం ఈ జీతభత్యాలు ఇవ్వడం జరుగుతుందని అలాగే మసీదులు మెయింటినెన్స్ కొరకు ప్రభుత్వం నుంచి నెలకు 5000 రూపాయలు చొప్పున ప్రభుత్వం అందించే విధంగా ముస్లిం మత పెద్దల సూచనలు సలహాలు తీసుకోవడం జరిగింది. కరెంట్ బిల్లులు కావచ్చు ఇతర మెయింటెనస్కు సంబంధించి ఈ ఐదువేల రూపాయలు డబ్బులు ప్రతి మసీదుకి అందితే కొంత ఉపయోగకరంగా ఉంటుందని అందరూ సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. వక్ఫ్ బోర్డ్ ఆఫీసర్ తప్పకుండా ప్రభుత్వానికి నివేదిక పంపిస్తాము అదే విధంగా ఈ మసీదులకు సంబంధించి జీతభత్యాలపై ఏమేమి కావాలనేది వివరించడం జరిగింది. ఈ సమావేశంలో. రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి. మహబూబ్ బాషా. శ్రీకాళహస్తి పట్టణ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ షఫీ. ముస్లిం మత పెద్దలు. తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూం మంత్రి పదవికి రాజీనామా చేయండి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తమ పదవికి రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. పాలసముద్రం కాంగ్రెస్ పార్టీ తరపున డిసిసి అధ్యక్షులు పోటుగారి భాస్కర్, చిత్తూరు జిల్లా ఇంచార్జ్ రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పాలసముద్రం గ్రామంలో జై బాపూజీ జై భీమ్ జై సంవిధాన కార్యక్రమంలో బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని హేళన చేస్తూ ప్రసంగించి న కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజల కు క్షమాపణ చెప్పాలని, మరియు తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ ఇన్చార్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## భూ సమస్యల శాశ్వత పరిష్కారమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**ఓజిలి, మేజర్‌న్యూస్:** దీర్ఘకాలికంగా అపరిష్కృ తంగా ఉన్న భూసమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ సద స్సులు నిర్వహిస్తున్నట్లు టిడిపి సీనియర్ నాయకులు కిరణ్ నాయుడు పేర్కొన్నారు.ఓజిలి మండలం మాచవరం పంచాయ తీలో తహశీల్దార్ అరవ పద్మా వతి ఆధ్వర్యంలో బుధవారం రెవెన్యూ సదస్సు జరిగింది. ఎమ్మెల్యే విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాలు మేరకు కిరణ్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్వోలు నిక్కచ్చిగా పనిచేస్తూ భూముల వివరాలు ఎప్పటిక ప్పుడు రెవిన్యూ రికార్డులలో నమోదు చేయాలన్నారు. భూ సమస్యలతో ప్రజలు పడుతున్న బాధలను గుర్తించిన కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు.సదస్సులో ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని ఆన్లైన్‌లో నమోదు చేస్తామన్నారు. భూ సమస్య లను పరిష్కరించడానికే ప్రభుత్వం ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుం దని ఈ సదస్సుల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంద న్నారు. ఆక్రమణలు, ఫ్రీహెరీల్డ్, మ్యుటేషన్, 22ఏ, డీకేటి, రీ సర్వే ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలపై వినతులు స్వీకరించి 15రోజుల్లో పరిష్కరించనున్నట్లు తెలిపారు. గత వైకాపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రద్దు చేసిన ట్లు వివరించారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు అధికారు లు ప్రజలు తదితరులు పాల్గొ న్నారు.

## ప్రభుత్వ హాస్టల్ బాల బాలికలకు దుప్పట్లు పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణం బాలికల వసతి గృహంలో మెడికల్ అసోసియేషన్ ద్వారా బాలికలకు దుప్పట్లు పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మన మధుసూదన్ రావు మీడియాతో మాట్లాడుతూ కాళహస్తి పట్టణంలో గత ఐదు నెలల నుంచి మెడికల్ అసోసియేషన్ విధులు నిర్వహిస్తూ ఎంతోమంది శ్రీకాళహస్తి నియోజకవర్గం గ్రామాల చుట్టు పక్కల నుంచి బాలికలు చదువుల కోసం హాస్టల్లో ఉండటం ప్రభుత్వం అన్ని విధాలుగా హాస్టల్ విద్యార్థులకు సహాయం అందిస్తూ మా వంతు సహాయం మా మెడికల్ అసోసియేషన్ తరపున బాలికలకు దుప్పటి పంపిణీ చేసాము గత కరోనా టైంలో మా మెడికల్ అసోసియేషన్ కరోనా టాబ్లెట్ అయితే మాస్కులు గాని ఉచితంగా పంపిణీ చేస్తాము రాబోయే రోజుల్లో మా మెడికల్ అసోసియేషన్ ముందుండి సేవా కార్యక్రమంలో పాల్గొంటామని అధ్యక్షులు మీడియాకు తెలిపారు జిల్లా సెక్రెటరీ రాము గుప్తా జిల్లా ఉపాధ్యక్షులు అమరా జనార్ధన్ మెడికల్ షాప్ నందా మెడికల్ అసోసియేషన్ సెక్రెటరీ కొండేటి గోపాల్ ట్రెజరర్ కార్తీక్ రెడ్డి మెడికల్ కొండేటి చక్రపాణి ఉపాధ్యక్షులు మెడికల్ షాప్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడు వాసు మృతికి మౌనం

**పలమనేరు మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన టిడిపి నాయకుడు వాసు మృతికి పి జె సి కళ్యాణ మండపం వద్ద బుధవారం బలిజ అభ్యుదయ సేవా సంఘం సభ్యులు అందరూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, రూపేష్, డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్, ఏకే మూర్తి, పి జె సి బాబు, కిరణ్, దైవ ప్రసాద్, గాజుల చంద్ర, కోటి, జయశంకర్, శివకుమార్, పూల చైతన్య మోహన్, నరసిం హులు, శ్యామ్, సుదర్శన్ బాలాజీ, ఘంటా ఊరు చంద్ర, జగదీష్, కిషోర్, శ్రీధర్, నరేష్, శంకరన్న, శబరి, ఆర్టీసీ సుబ్రహ్మణ్యం, పుష్పాల వెంకటేశ్వర్లు, గణేష్, రమేష్, రవి, గోవర్ధన, చిట్టి, జనార్ధన్, లక్ష్మీపతి, హరీష్, బలిజ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఏనుగుల దాడులనుంచి రైతుల పంటలకు రక్షణ కల్పించాలి

### సీఎం చంద్రబాబు నాయుడుకు జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఉమాపతి నాయుడు వినతి



**పలమనేరు మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఏనుగుల దాడులలో నుంచి రైతుల పంటలకు రక్షణ కల్పించాలని ఏనుగుల దాడులను అరికట్టేందుకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కుప్పం పర్యటనలో భాగంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఉమాపతి నాయుడు సీఎం చంద్రబాబు నాయుడుకు వినతిపత్రాన్ని అందించారు.జిల్లాలో 3 లక్షల రైతు కుటుంబాలు ఉన్నాయని నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ఏనుగులు పంటల రైతుల ఆస్తులపై దాడులు చేస్తున్నాయని తెలిపారు. రైతు పొలాలకు సోలార్ పెంచింగ్ పూర్తి రాయితీతో ఏర్పాటు చేయాలని కోరారు. కౌండిన్య నది నీటి ప్రవాహం అంతా వ్యవసాయ భూములపై వృధాగా వెళ్లడమే కాకుండా కోతకు గురై కొట్టుకుపోతున్న భూములకు సిమెంటుతో నిర్మాణం చేపట్టాలన్నారు. పలమనేరు రూరల్ మండలంలోని ముసలమడుగు గ్రామ సమీపంలోని కౌండిన్య నదికి ఇరిగేషన్ అధికారులు గతంలో చెక్ డ్యామ్ నిర్మించారు. కౌండిన్య నదిలో భారీ నీటి ప్రవాహానికి చెక్ డ్యామ్ పూర్తిగా ధ్వంసం అయింది. డ్యామ్ వలన రైతులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదన్నారు. కౌండిన్య నీరు వృధాగా తమిళనాడు రాష్ట్రానికి వెళుతున్నాయని తెలిపారు. ఏనుగులు కర్ణాటక రాష్ట్రం నుండి గుంపులుగా వచ్చే రైతులు పండించిన పంటలను ధ్వంసం చేస్తున్నాయి. అదేవిధంగా కుప్పం, రామకుప్పం, పలమనేరు, బంగారు పాల్యం, పులిచెర్ల, సోమల, తదితర ప్రాంతాలలో ఏనుగులు ఎక్కువగా సంచారం చేస్తున్నాయి. సుమారు 120 ఏనుగులు ఉన్నాయి. ఇందులో కొన్ని ఏనుగులు కరెంటు షాక్ గురై చనిపోయాయి. అటవీ ప్రాంతానికి ఆనుకొని ఉన్న భూముల వద్ద నివాసముంటున్న పట్టుపురుగుల షెడ్లను, పశువుల షెడ్లను, ఇళ్లపై, ఆవుల పైన దాడులు చేస్తున్నాయి. ఇందులో పంట నష్టం ప్రాణ నష్టం వాటిల్లిన ప్రభుత్వం నుండి నష్టపరిహారం అంతంతమాత్రంగానే ఫారెస్ట్ అధికారులు రైతులకు అందిస్తున్నారు. ఈ ప్రాంతంలో రైతులు వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నారు. లక్షలాది రూపాయలు అప్పులు చేసి పంటలు పండించిన గిట్టుబాటు ధర లేదన్నారు. ఏది ఏమైనాప్పటికీ నష్టపోయిన రైతులకు మెరుగైన పరిహారం అందించాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఉమాపతి నాయుడు చంద్రబాబు నాయుడు పత్రం అందించినట్లు తెలిపారు.

## మాజి ముఖ్యమంత్రిని కలిసిన ఛైర్మన్ దబ్బల శ్రీమంతరెడ్డి



**సూళ్లూరుపేట మేజర్ , న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ,ప్రజా నాయకుడు అందరి మన్ననలు పొందిన జననేత తండ్రిని మించిన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని సూళ్లూరుపేట వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వీర విధేయుడు దివంగత నేత దబ్బల రాజారెడ్డి తనయుడు సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మెన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి బుదవారం జరిగిన ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ నాయకుల తో జరిగిన సమాశంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మర్యాద పూర్వంకంగా జగన్మోహన్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇందలో బాగంగా రాబోవు ఎన్నికలకు అందరి సమిష్టి కృషితో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించు కునేందుకు మేమందరం కలిసి పార్టీని బలోపేతం చేయడానికి మేము సిద్దంగా ఉన్నామని అధిష్టానానికి తెలియ చేసినట్లు తెలుస్తోంది.

## శ్రీకాళహస్తి పట్టణం మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా యస్ షకీల్ అలీ



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సయ్యద్ షకీల్ అలీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాత అధ్యక్షుడి పదవి కాలం ముగియటంతో నూతన అధ్యక్షుడిగా సయ్యద్ షకిల్ అలీ, ఉపాధ్యక్షులుగా యస్. హరీష్ బాష ను కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్లు హబీబ్ భాషా , మురళి నాయుడు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.